ENTERED

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

ఆగస్టు 22, 2010

Entered

హ్యాపీబర్త్‌డే

(2010 ఆగస్టు 22 నుంచి
2010 ఆగస్టు 28 వరకు)

వందు
ఆగస్టు
శిరీష-రవికుమార్

నిష్మిత
1సం॥, ఆగస్టు-2009
దీప-వెంకటేశ్వర్లు
అశోక్ నగర్-గోదావరిఖని

టి.ఎస్.ఎస్.భార్గవి
ఆగస్టు
లక్ష్మీకళ్యాణి-రాజశేఖర్
కమ్మబంటుపల్లి-శ్రీకాకుళం

ఎన్. తేజసాయికుమార్
3సం॥, ఆగస్టు-2007
సుందరి-సన్యాసినాయుడు
ఉత్తరాపల్లి-విజయనగరం

వి. ప్రవల్లిక
9సం॥, ఆగస్టు-2001
రాణి-విజయ్‌కుమార్
ఆర్టీసీక్రాస్‌రోడ్డు-హైదరాబాద్

బి. జ్యోతినిఖిత
ఆగస్టు-25
నాగసత్యకుమారి-కృష్ణకిషోర్
జగ్గయ్యపేట-కృష్ణా

సాహేర తన్వి
ఆగస్టు-25
రిజ్వానా-సుభాని
మొండికుంట-ఖమ్మం

బి.శ్రావణి
ఆగస్టు
పద్మ-వసంత్

ఎం.లక్షయ్
ఆగస్టు-25
సరిత-శ్రీధర్
నాగోల్-హైదరాబాద్

ఆర్.కీర్తన(సిరి)
4సం॥, ఆగస్టు-2006
పద్మ-శ్రీనివాస్
పాలపర్రు-గుంటూరు

వాసవీ హరిప్రియ
1సం॥, ఆగస్టు-2009
తిరుమలదేవి-రామకృష్ణ
ఏలూరు-ప॥గో

ఎన్. లక్ష్మణకుమార్ రెడ్డి
2సం॥, ఆగస్టు-2006
కోటమ్మ-కోటిరెడ్డి
అగ్రహారం-ప్రకాశం

లహరి
2సం॥, ఆగస్టు-2008
అఖిల-అనిల్
లంగర్‌హౌజ్-హైదరాబాద్

పి.అమూల్య
8సం॥, ఆగస్టు-2002
లలిత-శ్రీనివాస్
అశోక్‌నగర్-గోదావరిఖని

కె. పూర్ణేష్
ఆగస్టు
జయలక్ష్మి-శ్రీరాములు
మంగళం-చిత్తూరు

సి.హెచ్.కృతి
10సం॥, ఆగస్టు-23
రేణుక-రాజిరెడ్డి
హుస్నాబాద్-కరీంనగర్

సాయిశ్రీజ
ఆగస్టు
గోదావరి-సాయిగౌడ్
కోట్లూర్-నిజామాబాద్

అజయ్ రతన్
ఆగస్టు-22
శ్రీదేవి-శ్రీనివాస్
ఉప్పల్-హైదరాబాద్

రామ్‌చరణ్
ఆగస్టు
రాణి-సురేష్
కామాటివీధి-నెల్లూరు

సాయిచరణ్
2సం॥, ఆగస్టు-2008
అరుణ-అచ్యుత్‌రావు
మల్కాపురం-విశాఖపట్నం

యన్. అమీనా
8సం॥, ఆగస్టు-22
నూర్జహాన్-సిద్దిక్
తాడేపల్లిగూడెం-ప॥గో॥

ENTERED

మనలో మాట

నిజంగానే పాలు తాగితే ...!

'అదిగో పులి అంటే ఇదిగో తోక' అనడం మనకేం కొత్త కాదు. నిజానిజాలు నిగ్గు తేలడం తరువాత. ముందు అంతా హడావిడి. పాలోమని ఫాలో అయిపోయే వేలంవెర్రి!

కొన్నేళ్ల క్రితం దేశవ్యాప్తంగా వినాయకుడు పాలు తాగడం పెద్ద సంచలనమై కూర్చొంది. క్షణాల్లో ఈ వదంతి విదేశాలకూ విస్తరించింది. ఉపగ్రహం మహిమ. జనం వేలంవెర్రిగా బారులు తీరి, విగ్రహాలకు పాలు పట్టించారు. విగ్రహాల నుంచి పాలు ధార కట్టి- మట్టి పాలు అవుతున్నా పట్టించుకోలేదు. మురుగుకాలువల్లోకి పాలు ప్రవహిస్తుంటే- డొక్కలెండిన పిల్లలు వింతగా వీక్షించడం అప్పట్లో పత్రికల్లో వార్తలుగా వచ్చాయి. అనేకమంది పిల్లలు పోషకాహారలోపంతో బాధపడుతున్న దేశంలో- ఒక్కరోజులో కొన్ని లక్షల ట్యాంకుల పాలు నేలపాలయ్యాయి!

తాజాగా రాయలసీమ జిల్లాల్లో అమ్మవార్ల విగ్రహాలు పాలు తాగుతున్నాయని జనం బారులు తీరారు. గ్లాసులూ, తపేలాలతో పాలు పట్టుకొని తాగించడం మొదలెట్టారు. టీవీల్లో ఈ హడావిడిని చూసి, ఇంకొన్ని జిల్లాల్లోనూ ఇలా పాలు పట్టించారు. ఇదంతా తలతన్యత అనే సైన్సు ధర్మం తప్ప విగ్రహాల మహిమ కాదని విజ్ఞానవేత్తలు వివరించారు. సూత్రాలతో సంబంధం లేకుండానే చాలామంది సామాన్యులు దీనిని అర్థం చేసుకుంటారు. మూఢ నమ్మకాలు వ్యాప్తి చేయడం ద్వారా లబ్ధి పొందాలనుకునేవారు మాత్రం అర్థమైనా- అర్థం కానట్టు వేదాంతం మాట్లాడతారు. ఈ వెర్రిని అప్పుడప్పుడు ప్రచారంలోకి తెచ్చి, ప్రయోజనం పొందాలనుకుంటారు. అందుకనే, గతంలో ఓ కవి -

తెలుగునాట భక్తిరసం
తెప్పలుగా పారుతోంది!
డ్రెయినేజీ స్కీము లేక
డేంజరుగా మారుతోంది! అని వాపోయాడు.

అయినా, నిజంగానే విగ్రహాలు ఉత్సవ విగ్రహాలుగా ఉండకుండా పాలు తాగడం మొదలెడితే పరిస్థితి ఏమిటి? భక్తులు పెట్టే ప్రసాదాలన్నింటినీ దేవుళ్లు ఆరగించడం ప్రారంభిస్తే- మన వెచ్చాల సంగతేమిటి? తిరుపతిలాంటి చోట్ల వెంకటేశ్వర స్వామి నోరు తెరిస్తే- ఇప్పటికే ఆ పనిలో ఉన్న స్వాహా స్వాములు స్వాగతిస్తారా? ఇప్పటికే నిత్యావసరాల ధరలు చుక్కలను దాటిపోయాయి. మన పాలకులు చోద్యం చూస్తున్నారు తప్ప వాటిని దించే ప్రయత్నం చేయటం లేదు.రాజకీయ వినాయకుల కడుపులు, ఖజానాలు నింపడమే పెద్ద సమస్యగా మారిన ఈ రోజుల్లో విగ్రహాలు కూడా తినడం, తాగడం మొదలెడితే మన గతేం కాను...?

★

ఈ సంచికలో....

టపా	...	2
నవ్వుల్ పువ్వుల్	...	3
కవిత్వమ్	...	6
రుచి	...	7
సినిమా కబుర్లు	...	8
క్రైమ్‌కథ	...	10
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కొత్త పుస్తకాలు	...	17
కథ	...	18
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4
తెలుగు వెలుగు పంచిన నన్నయ్య భారతం

ఒకే ఒక్కడు ... 11

తెలుసుకుందామా ... 20
గుర్రం గురుతులు



నవ్వు ఆపుకోలేకపోయాం

ఆగస్టు 8 ఆదివారం స్నేహ అనుబంధంలో "పదాల పదనిసలు" కవర్‌స్టోరీ చాలా బాగుంది. సుధామగారు ఎన్నో విశేషాలు తెలియజేశారు. ఇవి చాలా ఆసక్తికరంగా వున్నాయి. లైట్ తీస్కో "ఇడియట్ బాక్స్"లో గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న కోతి గురించిన వాస్యం చదివి నవ్వాపుకోలేకపోయాం. నిజానికి మన ఛానళ్ల తీరు కూడా అలాగే వుంది. ప్రదక్షిణాలు చేస్తున్న పంది, గుళ్లో వాలిన కాకి పట్ల చూపిన శ్రద్ధ హాస్టల్ విద్యార్థుల సమస్యలపైనా, రీయింబర్స్‌మెంట్ మీదా ఎందుకు చూపించరో అర్థం కాదు. ఈవారం కవిత్వం ఎంతో బాగుంది. నవ్వుల్ పువ్వుల్ లో జోకులు బాగుంటున్నాయి. సుధాకరరావుగారి 'రీ డయల్ ' క్రైం స్టోరీ, తల్లి త్యాగం చిన్న కథ కూడా చాలా బాగున్నాయి. సాలార్‌జంగ్ మ్యూజియంలోని గడియాలాలకు సంబంధించిన విశేషాలు ఆసక్తికరంగా వున్నాయి.

ఎమ్. అజయ్‌కుమార్, చిలకలూరి పేట.

ప్రేమ చర్చతోనే...

ఈ వారం అట్టమీది కథ 'పదాల పదనిసలు' కథనం బాగుంది. గళ్లనుడి కనపడితే చాలు, ఎగబడి నింపేవారితో పాటు క్రాస్‌వర్డ్ పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకోగోరే వారందరికీ నచ్చేవిధంగా ఉంది. 'బాలనేస్తాలు'లో చేసేద్దాం డాల్ఫిన్, ఎక్కడ దాగుంది వంటి వాటితో ఆకట్టుకుంది. చూడానందమే.. చిత్రావళి చవులూరింపజేసిందంటే నమ్మండి. కవిత్వమ్ పేజీలో కవితలన్నీ హృదయాన్ని కదిలింపజేసేవిధంగా వున్నాయి. చిన్న చిన్న ప్రేమ చర్చలే అలౌకికమైన ఆనందాన్ని చవిచూపిస్తాయని వికాసం ద్వారా గ్రహించాం. 130 ఏళ్ల బామ్మగారి ఆరోగ్య రహస్యం 'తెల్సా' ద్వారా తెలిసింది. సినిమాలలో కుటుంబ విలువలకు తిలోదకాలిచ్చేసి చాలా సంవత్సరాలే అయింది. ఇక 'చూద్దామా' సాలార్‌జంగ్ మ్యూజియం గడియారాల అంశం చదువుతుంటే గంటగంటకి గంట కొట్టే బొమ్మ గడియారం కోసం నిరీక్షించిన రోజులు గుర్తొచ్చాయి. 'మనలో మాట' లో చెయ్యి మార్కు సర్కారు కాదండి బాబూ! రోశయ్య మార్కు అంటే బాగుంటుందిగా!!

నేమాన సుభాష్‌చంద్రబోస్, ఇలిసిపురం.

పజిల్స్ వ్యాసం బావుంది

హైదరాబాద్‌లో వున్న సాలార్‌జంగ్ మ్యూజియం అపూర్వమైనది. దశాబ్దాల తరబడి చారిత్రక ప్రసిద్ధి గలది. లక్షలాది మంది దర్శించారు. అందులో ప్రాధాన్యత గలది, మ్యాజిక్ గడియారం. మిగిలినవి కూడా చూడగలిగినవే. మొదటి అంతస్తులో వున్న వివిధ దేశాల ప్రాచీన గడియారాలతో పాటు మనిషి బొమ్మ బయటికి వచ్చి గంట కొట్టే గడియారం ఎప్పుడు చూసినా వింతగా, కొత్తగానే వుంటుంది. 'పదాల పదనిసలు' క్రాస్‌వర్డ్ పజిల్స్ వ్యాసం బాగుంది. ఇతర దేశభాషల్లో కూడా ఈ పజిల్స్ వున్నాయి.

టి. శ్రీరామ్మూర్తి, గాజువాక.

నిజంగా కాలమే తెలియదు

ఆగస్టు 8 ఆదివారం అనుబంధం స్నేహలో ప్రచురించిన అట్టమీది కథ చాలా బాగుంది. పజిళ్ల గురించి ఎన్నో విషయాలు తెలియజేసినందుకు ధన్యవాదాలు. ఇక నుండి సారాకొట్లు ఊర్లో బడ్డీకొట్ల మాదిరిగా ఎక్కడ పడితే అక్కడ వస్తాయేమో. బడి గేట్లు తెరవకపోయినా బార్ల తలుపులు మాత్రం తెరిచే వుంటున్నాయి. కె.చరిత అందించిన వికాసం కబుర్లకు అభినందనలు. 130 ఏళ్ల బామ్మ ఇంకా అంత ఆరోగ్యంగా వుందంటే ముచ్చటేస్తుంది. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఆ ప్రాచీన గడియారాలను చూస్తుంటే నిజంగా కాలమే తెలియదు. చివరి పేజీలోని కథ, బొమ్మ చాలా బాగున్నాయి.

అనుపోజు సంతోషికుమారి, విజయనగరం.

చూడాలనిపించాయి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన చరమ దశకు వచ్చింది. సారాతోనే రాష్ట్రాన్ని సమాధి కట్టేట్టున్నారు. సాలార్‌జంగ్ టిక్... టిక్... టిక్... కథ బాగుంది. పదాల పదనిసలైన పజిళ్ల గురించి చక్కగా వివరించడం బాగుంది. చూడానందం చూడాలనిపిస్తుంది. ప్రజలు మెచ్చే విలువైన సినిమాలు తీయని దర్శకనిర్మాతలను ఎండగట్టాలి. నవ్వుల్- పువ్వుల్ శీర్షికలో పాఠకుల జోక్స్ వేయడం బావుంది.

వాస్తు రామచంద్ర, రాంజీనగర్.



అలరించిన 'కోనంగి'

ఆగస్టు 8 స్నేహ సంచికలో అన్ని కోణాల కోనంగి, బహుముఖ ప్రజ్ఞాశాలి అడవిబాపిరాజు గారి విశిష్ట రచన విశేషాలు అలరించాయి. నాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు - తమిళ ప్రజలు, నాటి మద్రాసులో జీవనం, హాస్యంతో నిండి 'కోనంగి'లో వివరించారు. కోనంగే కాదు హిమబిందు, గోన గన్నారెడ్డి, నారాయణరావు నవలా రచనలు చదివితే మన తెలుగు - వెలుగు తెలుస్తుంది.

ఆచార్య నూతి నారాయణరావు, గడ్డిఅన్నారం.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, అజిమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

నవ్వుల్ - పువ్వుల్

అందం

మహేంద్ర : నీకు పెళ్లయ్యాక ఇప్పుడేరా కలవడం. ఎలా ఉంది నీ లైఫ్?

మాధవరావు : ఆదేంటోరా! పెళ్లికి ముందు అందరాడాళ్లకన్నా నేను చేసుకోబోయే అమ్మాయి అందంగా కనిపించేది. పెళ్లయ్యాక నా భార్య తప్ప ఆడాళ్లందరూ అందంగా కనిపిస్తున్నారు.

ఉండ్రాయి

డాక్టర్ : మీ ఆయన్ని ఏ రాయితో కొట్టారు? ఇంత పెద్ద బొప్పి కట్టింది!

వనజ : అబ్బే రాయా పాడా! వినాయక చవితికి చేసిన ఉండ్రాయితో డాక్టర్.

అడ్రసు

డాక్టర్ : మీ జబ్బు ఇక నయం కాదు. మిమ్మల్ని ఆ దేవుడే కాపాడాలి.

పేషెంట్ : పోనీ, అతడి అడ్రస్సే చెప్పండి డాక్టర్. అక్కడికే వెళ్లతాను.

ప్రేమ రోగం

రాజు : నీ పరిచయం నన్ను ప్రేమరోగిగా మార్చింది రోజా!

రోజా : బాధపడకు రాజూ! నేను ఎం.బి.బి.ఎస్ చదివి నీ జబ్బు తగ్గిస్తాను.

- చింతం రాజేష్, సంతనూతలపాడు, ప్రకాశం

తొలి ఈమెయిల్

ఏజంట్: చెప్పండి సర్. నేను మీకు ఎలాంటి సాయం చేయగలను?

వ్యక్తి: నేను నా తొలి ఈమెయిల్ రాస్తున్నాను.

ఏజంట్: అందులో ఏదైనా సమస్యా?

వ్యక్తి: అవునండీ. ఈ మెయిల్ అడ్రస్‌లో ఆంగ్ల అక్షరం 'ఏ' వుంది. మరి దాని చుట్టూ సున్నా చుట్టడం ఎలాగో అర్థంకావట్లా. మీరేమైనా సాయంచేస్తారేమోనని.

@

బరువు తగ్గాలని

(డాక్టర్‌తో మాట్లాడ్డానికి వచ్చాడు కవీందర్)

కవీందర్ : డాక్టర్... డాక్టర్.... రేపు సాయంత్రం ఆరు గంటలకల్లా నేను కనీసం 20 కిలోల బరువు పెరగాలి. బరువు పెరగటానికి ఏమైనా మంచి మందులు రాసి ఇవ్వండి.

డాక్టర్ : ఇదేంటి కవీందర్ గారూ.. అందరూ బరువు తగ్గటానికి వస్తారు. మీరేంటి బరువు పెరగటానికి వచ్చారు.

కవీందర్ : అది కాదండి. ఓ బుక్ పబ్లిషర్స్ వారు నాకు రేపు సాయంత్రం 6 గంటలకు సన్మానం చేసి రూపాయి నాణాలతో తులాభారం తూస్తారట అందుకని.

డాక్టర్ : ఆ....

-ఆర్. విజయకాంత్, గుంటూరు.

ఏప్రిల్ ఫూల్

రావణుడు : భవతీ భిక్షాందేహి.

సీత : తీస్కోండి స్వామీ.

రావణుడు : గీతదాటి రామ్మా.

(సీత గీత దాటి బయటికి వచ్చింది)

రావణుడు : ఏప్రిల్‌ఫూల్ సీతా! నేను స్వామిని కాను, రావణాసురుడిని.

సీత : నువ్వు కూడా ఏప్రిల్ ఫూల్. నేను సీతను కాను, షకీలాని.

- మహేష్, హైదరాబాద్.

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

స్ఫూర్తి



- శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

తెలుగు వెలుగు పంచిన నన్నయ్య భారతం

ఇది పురస్కరించుకుని భారతం చదివితే, ఎవరికయినా నా బాధ అనుభవానికి వస్తుంది.

అయితే మాత్రం?

"నా తెనుగుభాష నేను తెలుసుకోవాలి!"

ఇది నాకు దీక్ష అయింది.

ఈ దీక్ష యేకాగ్రమున్నూ అయిపోయింది.

దాంతో, నన్నీ బాధ దిగతియ్యలేకపోయింది.

కథపట్లు చూసుకుంటూ గబగబా చదువుకుపోయాను.

"శారదరాత్రు"లన్న పద్యం మాత్రం విడిచిపెట్టలేక చాలామాట్లు చదివి, వెనక్కి వచ్చేశానప్పుడు.

ఏం?

అన్నిమాట్లు చదివితేగాని విడిచిపెట్టలేకపోవడానికి, నన్నయ్య కవిత్వంలో అది ఒక్కటేనా రసవంతం?

అది కాదు, మాట.

ధీరోదాత్తుడైన మహానాయకుడు, శాశ్వతంగా తెరలోకి పోతూ పోతూ, రంగస్థలాన, కడసారంగా కనపరిచిన, జటిలాలైన హావభావాల సంపుటి వంటి ఆ పద్యం.

నన్నయ్య భారతంలో నాకు విసుగు పుట్టించే ఘట్టాలు పర్వానుక్రమణికా, సర్వసంగ్రహమూ- ఈ రెండే.

తక్కినదంతా చిక్కని కవిత్వం. అమృతం.

మేఘ సందేశం, భారవి తర్వాత మాఘం పూర్తి అయిపోయింది.

పూర్తి అంటే పాఠం చెప్పుకోవడం మట్టుకే, గ్రంథం అంతా మాత్రం కాదు.

నేనే కాదు ఎవరూ కూడా, పంచకావ్యాల్లో ఒక్కటీన్నీ పూర్తిగా చదవరు, అప్పటికీ ఇప్పటికీ.

కొన్ని కొన్ని సర్గలే చదువుతారు.

◆◆◆

మొదణ్ణుంచీ, సాహిత్యం ప్రధానం కాదు మా కుటుంబంలో.

వైదికవిద్యలు రాణించడానికే దాని ఆసరా.

నాకు మాత్రం అదే ప్రధానంగా కనపడుతోంది, అప్పటికే.

కనక, యేదో విధంగా మా పెద్దన్నగారి దగ్గరే నాటకాలు ప్రారంభించవచ్చు: కాని నా దృష్టి అంతా తెనుగుమీదికి మళ్లిపోయింది.

సంస్కృత శ్లోకం అన్వయించే శక్తి వచ్చాక కూడా తెనుగు అన్వయించలేకపోవడం పరువు తక్కువగా కనపడింది నాకు.

జాతి అంతా వ్యవహరించే మాతృభాషలో విశిష్ట శక్తి సంపాదించాలనీ, రచన కూడా సాగించాలనీ నా కదివరకే వుండిన ఆశా సంకల్పమూ దీంతో బలపడిపోయాయి.

ఇది గుర్తించి, అప్పటిదాకా తెనుగు గ్రంథాలు ముట్టుకోవద్దంటూ వుండిన మా పెద్దన్నగారు, "సంయే" అన్నారు, ఇష్టపూర్తిగా.

◆◆◆

మహోత్కంఠతో నన్నయ్య భారతం పుచ్చుకున్నాన్నేను వెంటనే.

నన్నయ్య భారతం అంటే అంతమాత్రమే కాదు, అది పంచకం అంతా వుండిన సంపుటం అది.

ఎఱ్ఱన్న తిక్కన్నల భారతాలూ వున్నాయి అందులో. మా అన్నగారి ఆజ్ఞ చొప్పున శపథం పట్టి, ఆ ప్రారంభావస్థలో కూడా, వినోదార్థం అయినా- శారదరాత్రులన్న పద్యం తరువాత ఒక్క బంతిన్నీ చదవలేదు నేను.

ఆ చదివిందయినా తదేకదీక్షగా చదవడం పడలేదు నాకు.

బహు వ్యాసంగాల్లో నన్నయ్య భారతం చదవడానికుండే అవకాశం బహుతక్కువ.

అయినా, దృష్టిమాత్రం దానిమీదే వుండేది.

నిజమే కాని, అంతా కొత్త ప్రపంచం అది.

సంస్కృతం చదవడంలో నా కలవడ్డ శబ్దార్థ జ్ఞానం భారతంలో నాకు అట్టే ఉపయోగపడలేదు.

వసుచరిత్రలాగ పాషాణ పాకం కాపోయినా భారత భాష కూడా భిన్నమే అయింది నాకు.

అందులోని ప్రయోగాలపరితాలు కావడంతో కుదరలేదు. మధ్యమధ్య అచ్చతెనుగు మాటలు.

ఆ సంస్కృత మహాసముద్రంలో అవి జాతిరత్నాలుగానూ, నడకమాత్రం చూసుకుంటే బహు రమ్యంగానూ వుండేవి: కాని పణుగులు.

అయితే, వాటిలో అనేకాలు జాతికి సుపరిచితాలే చదువుకున్నవాళ్లకి మాత్రమే అపరిచితాలు.

ఆ చదువుకున్నవాళ్లలోనున్నూ సర్కాలు జిల్లాలవారికి మరీ అపరిచితాలు.

చదువుకున్నవాళ్లంటే, స్వయంకృషితో లేక, గురుముఖంగా తెనుగువాఙ్మయం చదివినవాళ్లని కాదు నా అభిప్రాయం. ఇంగ్లీషో సంస్కృతమో శిక్షాపూర్వకంగా చదివినవాళ్లు అని.

ఎందుకు చెప్పానంటే?

సనాతనుల దృష్టిలో, సంస్కృతం నేర్చినవాళ్లే చదువుకున్నవాళ్లు.

అధునాతనుల దృష్టిలో ఇంగ్లీషు నేర్చినవాళ్లే చదువుకున్నవాళ్లు.

ఆ సనాతనులూ అధునాతనులూ కూడా అచ్చంగా తెనుగువాళ్లే మళ్లీ, కాని వారి కుభయులకూ గూడా, తెనుగు తమ మాతృభాష అన్న అభిమానమూ లేదు, జ్ఞానమూ లేదు, మళ్లీ మాట్లాడితే.

ఇటీవల ఇంకో "తనులు" బయలుదేరారు "మమ్మే చూసుకో"మంటూ, హిందీ "మానసపుత్రులు." వారికి తెనుగు బతికివుండడమే పనికిరాదు.

కనక, వారినందరినీ మాతృదూరులుగా కట్టివేస్తే, ఇక మిగిలినవారు సామాన్యజనులు.

వారికి మాత్రం బాగా తెలుసు. ఆ శబ్దాలలో అనేకాలు.

లక్షణంగా వాడుతూనే వుంటారు వారు, అవి తమ సంభాషణలో.

నెల్లూరు జిల్లా పల్లెటూళ్లకి వెడితే, తిక్కయజ్వ భారతంలో వాడిన జానుతెనుగుమాటలు, ఇప్పటికీ జనసామాన్యం వాడుకలో పదునుతేరి వుండడం తెలిసివస్తుంది.

నంద్యాలా, కర్నూలూ, కడపా, అనంతపురమూ- ఈ ప్రాంతాలలోనున్నూ ఉద్గ్రంథాలలో వాడుక అయివుండిన శుద్ధాంధ్ర శబ్దాలు జనసామాన్యం వాడుతూ వుండడం కనబడుతుంది బాహాటంగా.

కాకతీయసీమ (తెలంగాణా)లో కూడా కండగల ఈ జాతి రత్నాలు దండిగా దొరుకుతాయి సామాన్య జనం దగ్గర, సరి అయిన జాతీయతతో.

ఆ చిన్నతనంలో భారతం ప్రారంభించినప్పుడు బండరాళ్ళెక్కుతూ, జారిపడుతూ, మధ్యమధ్య చతికిలపడుతూ ముళ్లడొంకల్లో నడుస్తున్నట్టుండేది నాకు.

ఇప్పటికీ ఇది నాకు తప్పని బాధ, తీరని సందేహమున్నూ.

భారతం మీది విమర్శగ్రంథాలన్నవి ఒకటి రెండు చూశాను తరువాత, తత్కర్తలకిది యోచించవలసిన విషయం అయినట్టు కనపడదు.

◆◆◆

ఏమయినా, నేను భారతం చదవడం మానుకోదలచుకోలేదు.

అయితే "హృత్కవిలి చేసుకోవలసిన గ్రంథం మొదటిమాటు చరచరా చదువుకుపోవాలి. రెండోమాటు విచారణ ప్రారంభం. అలా ఎన్నిమాట్లు చేస్తే అంత మంచిది"- ఇది మా పెద్దన్నగారి సిద్ధాంతం, గ్రంథ పరిశీలనకు.

ఇది పురస్కరించుకుని భారతం చదివితే, ఎవరికయినా నా బాధ అనుభవానికి వస్తుంది.

అయితే మాత్రం?

"నా తెనుగుభాష నేను తెలుసుకోవాలి!"

ఇది నాకు దీక్ష అయింది.

ఈ దీక్ష యేకాగ్రమున్నూ అయిపోయింది.

దాంతో, నన్నీ బాధ దిగతియ్యలేకపోయింది.

కథపట్టు చూసుకుంటూ గబగబా చదువుకుపోయాను.

"శారదరాత్రు"లన్న పద్యం మాత్రం విడిచిపెట్టలేక చాలామాట్లు చదివి, వెనక్కి వచ్చేశానప్పుడు.

ఏం?

అన్నిమాట్లు చదివితేగాని విడిచిపెట్టలేకపోవడానికి, నన్నయ్య కవిత్వంలో అది ఒక్కటేనా రసవంతం?

అది కాదు, మాట.

ధీరోదాత్తుడైన మహానాయకుడు, శాశ్వతంగా తెరలోకి పోతూ పోతూ, రంగస్థలాన, కడసారంగా కనపరిచిన, జటిలాలైన హావభావాల సంపుటి వంటి ఆ పద్యం.

నన్నయ్య భారతంలో నాకు విసుగు పుట్టించే ఘట్టాలు పర్వానుక్రమణికా, సర్వసంగ్రహమూ- ఈ రెండే.

తక్కినదంతా చిక్కని కవిత్వం.

అమృతం.

సాధారణంగా, తెనుగు గ్రంథాల అవతారికలు అతిగానూ చాదస్తంగానూ వుంటాయి.

నన్నయ్య అవతారిక మాత్రం స్వయంభువు.

అద్వితీయమూ, అనన్యసాధ్యమూనూ అది.

నన్నయ్య భారతం మొదటి పరిశీలన పూర్తి కావచ్చేటప్పటికి, మరో రెండు తెనుగు గ్రంథాలు నా చేతికి వచ్చాయి.

ఒకటి, వీరేశలింగం పంతులుగారి కవుల చరిత్ర- విడదీసి కుట్టిన మూడో భాగం.

రెండు, హోతా వేంకట కృష్ణయ్య గారి రోహిణీ సుధాకరం నాటకం.

మా ఆనందం తెచ్చి ఇచ్చాయి నాకవి.

(ఉత్తమ శ్రేణికి చెందిన తెలుగు కథకుడు శ్రీపాద (1891- 1961) అనుభవాలు జ్ఞాపకాలులోని భాగాలివి. మామూలుగా చెప్పుకునే ఆధునిక భావజాలం అంతగా సోకని సనాతన కటుంబాల పరిస్థితిని ఈ అనుభవాలు తెలియజేస్తాయి.)

★

మహోత్కంఠతో నన్నయ్య భారతం పుచ్చుకున్నాన్నేను వెంటనే.

నన్నయ్య భారతం అంటే అంతమాత్రమే కాదు. అది పంచకం అంతా వుండిన సంపుటం అది.

ఎర్రన్న తిక్కన్నల భారతాలూ వున్నాయి అందులో. మా అన్నగారి ఆజ్ఞ చొప్పున శపథం పట్టి, ఆ ప్రారంభావస్థలో కూడా, వినోదార్థం అయినా- శారదరాత్రులన్న పద్యం తరువాత ఒక్క బంతిన్నీ చదవలేదు నేను.

ఆ చదివిందయినా తదేకదీక్షగా చదవడం పడలేదు నాకు.

బహు వ్యాసంగాల్లో నన్నయ్య భారతం చదవడానికుండే అవకాశం బహుతక్కువ.

అయినా, దృష్టిమాత్రం దానిమీదే వుండేది.

నిజమే కాని, అంతా కొత్త ప్రపంచం అది.

సంస్కృతం చదవడంలో నా కలవడ్డ శబ్దార్థ జ్ఞానం భారతంలో నాకు అట్టే ఉపయోగపడలేదు.

వసుచరిత్రలాగ పాషాణ పాకం కాపోయినా భారత భాష కూడా బిన్నమే అయింది నాకు.

అందులోని ప్రయోగాలపరితాలు కావడంతో కుదరలేదు. మధ్యమధ్య అచ్చతెనుగు మాటలు.

ఆ సంస్కృత మహాసముద్రంలో అవి జాతిరత్నాలుగానూ, నడకమాత్రం చూసుకుంటే బహు రమ్యంగానూ వుండేవి: కాని పణుగులు.



మనసున్న దేవుడెవరు?



దేశానికీ మరో దేశానికీ
జాతికీ మరో జాతికీ
ప్రాంతానికీ మరో ప్రాంతానికీ
భాష మారుతుంది
వేషం మారుతుంది
దేవుడూ మారిపోతుంటాడు
జన పదాల కాలి బాటల్లోనూ
పంట పొలాల్లోనూ
నాలుగులైన్ల నగరారణ్యాల్లోనూ
కీకారణ్యాలలోని చెట్ల కిందా
పోటెత్తిన సంద్రంమీదా
పర్వత శిఖరాగ్రాల మీదా
అగాధాల అడుగుల్లోనూ
మారనిది శ్రమ ఒక్కటే
మారనివాడు ఒక్క శ్రామికుడే
ఉపనిషత్తుల్లో ఊరేగే దేవుడు
పురాణాల్లో ఊసరవెల్లిలా
అవతారాలు మార్చుతూ
ఉనికికోసం గారడీ చూసే దేవుడు
మతాల బందిఖానాల్లో
మత్తు జల్లుతూ కులికే దేవుడు
ఎక్కడా కనిపించడు.. వినిపించడు
కనికట్టుతో వున్నానంటాడు
కండలు కరిగించి
స్వేద ధారలు గుమ్మరించి
ప్రవాహాలను మళ్లించి
పంటలు పండించి
బతుకు దీపాన్ని
అడుగడుగునా వెలిగిస్తూ
చిటికెనవేలు పట్టుకొని
నడుస్తాడు నడిపిస్తాడు
ప్రేమ స్వరూపుడుగా
పేరు పెట్టుకున్న దేవుడు
రమ్మంటే వచ్చి సమస్యలు తీరుస్తాడా?
ఆకలి తీర్చడానికి
తల్లి తన సంతానానికి
గోరుముద్దలు తినిపిస్తూ
లాలించినట్లు లాలిస్తాడా
నీ ఒక్కడి అనుభూతికే వున్నానంటాడు
అందరికీ సమానావకాశాలు కల్పిస్తాడా?
దేవుడి చరిత్రంతా శ్రమ ఫలితాన్ని
సోమరి పోతులకు పంచిపెట్టే
మోహిని వయ్యారాలే కదా.
అంతరాల అంతస్థులు పెంచడమే కదా.
దేవుని నిఘంటువులో వున్నవి
"స్వార్థం, పక్షపాతం" అన్న రెండు పదాలే.
శ్రమ జీవి జీవిత నిఘంటువులో
"స్వార్థం" అన్న పదానికే తావులేదు కదా.
శ్రమతో పూయించిన సిరుల విరులను
అందరికీ నైవేద్యంగా పెడతాడు
శ్రమ ఫలితాన్ని సమానంగా పంచే
సోషలిస్టు తాత్వికతకు
నిలువెత్తు రూపమే వాడు
ఆకలిని ఆస్తిగా పంచిన
దేవుని ప్రతినిధులమని చెప్పకుంటున్న
నాగరిక దోపిడీ దున్నపోతుల మీద
కసిలేనివాడు
శాంతిని జీవితంగా చేసుకున్నవాడు
ప్రేమను, సహనాన్ని సంపదగా పెంచుకున్నవాడు
శ్రమజీవే నడుస్తున్న దేవుడు
గారడి దేవుడు దేవుడెలా అవుతాడు?
లేని దేవుణ్ణి వున్నట్లు చూపడానికి
బండ్లకొద్ది పుస్తకాలు రాసి పడేసిన మేధావులు
కళ్లముందు కనపడుతున్న
శ్రమదైవాన్ని గురించి
ఒక్క వాక్యం రాయకపోవడం
సాంస్కృతిక వంచన కాదా?

-వల్లభాపురం జనార్థన

ఆత్మ విమర్శ



నేటి నాయక గణానిది
దర్జా దర్పం భేషజం!
అవినీతి మార్గాన్వేషణ!
ఏ పార్టీ గద్దెనెక్కినా
ఏమున్నది గర్వకారణం?
దూషణ భూషణలు
ఆత్మస్తుతి పరనింద!
ప్రగతి ఫలాలను
పేదలకు దక్కనీయకుండుటే
నేటి నాయకుల నీతి!
ఫోను, కార్లు, ఎసి బంగ్లాలు
గన్‌మెను జీవితాలు
ఎంతెంత అట్టహాసం?
భజంత్రీ గాళ్లు...
పైరవీగాళ్లు...
గాడితప్పతున్న పాలన!
కులాభిమానందే పై చేయి!
వెనుకటి నేతలకు
ఈ లక్షణాలు మృగ్యం!
వావిలాల, దుగ్గిరాల
లాల్‌బహుదూర్ శాస్త్రి
వల్లభాయ్ పటేల్ వంటి
మహనీయులు
ఎంతటి నిరాడంబరులు?
ఎంతటి నిస్వార్థ సేవకులు?
ఆదర్శ ప్రజానాయకులు వారు!
సొంత ఖర్చులతో
పార్లమెంటు శానస సభలకు
ఎందుకెళ్లలేకపోతున్నారు?
ప్రభుత్వ సొమ్ము దుబారా చేయుట
ఎంత నీతి బాహ్యం?!
ఆత్మ విమర్శ అవసరంకాదా?!

-యస్.వివేకానంద

చికెన్ స్ట్యూ

కావలసిన పదార్థాలు

చికెన్ - 1కిలో, చికెన్ లివర్ - పావుకిలో, టమాటాలు - 2, క్యారెట్లు - 2
ఉల్లిపాయలు - 4 (ముద్దగా నూరుకోవాలి)
అల్లం వెల్లుల్లిముద్ద - 1 టేబుల్ స్పూన్
కార్న్‌ఫ్లోర్ - 1 టేబుల్ స్పూన్, పాలు - అరకప్పు
వేయించిన జీడిపప్పు - పావు కప్పు
వెన్న - 3 టేబుల్ స్పూన్లు, ఉప్పు - తగినంత
మిరియాల పొడి - కొంచెం, పచ్చిమిర్చి - 3 (నూరుకోవాలి)

తయారు చేసే విధానం

కళాయిలో వెన్న కరిగించి అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి, ఉల్లిముక్కలను వేసి దోరగా వేయించాలి. చికెన్ ముక్కలను, టమాటో ముక్కలను అందులోవేసి మూత పెట్టి మధ్య రకం మంట మీద ఉడికించాలి. అందులోనే చికెన్ లివర్ ముక్కలను, కూరగాయ ముక్కలను దానికి చేర్చాలి. అందులోనే ఉప్పు మిరియాల పొడి చల్లాలి. పాలల్లో కార్న్‌ఫ్లోర్ ను కలిపి ఆ మిశ్రమాన్ని బాగా వుడకనివ్వాలి. తర్వాత వేయించిన జీడిపప్పు చల్లాలి. నూనె లేనందువల్ల తేలికగా జీర్ణమవుతుంది.

కాజు కర్రీ

కావలసిన పదార్థాలు

నెయ్యి - అరకప్పు, జీలకర్ర - 2 స్పూన్లు, ఉల్లి తురుము - 1 కప్పు
జీడిపప్పు - 20, గసగసాలు - 3 స్పూన్లు, పాలు - పావుకప్పు
కొబ్బరి తురుము - 3 స్పూన్లు, పసుపు - పావు స్పూన్, కారం - అరస్పూన్
గరం మసాల - అరస్పూన్, ధనియాల పొడి - 1 1/2 స్పూన్
ఉప్పు - తగినంత, పచ్చిమిర్చి - 3, కోవా - అరకప్పు
మిక్స్‌డ్ వెజిటబుల్స్ - 2 కప్పులు, చిక్కటి క్రీం - పావు కప్పు
కొత్తిమీర - పావుకప్పు

తయారు చేసే విధానం

జీడిపప్పు, గసగసాలు అరగంట నానబెట్టి పేస్టు చేసుకోవాలి. కూరగాయ ముక్కలను ఉడికించాలి. మందంగా వున్న మూకుడులో నెయ్యి వేసి జీలకర్ర వేపాలి. తర్వాత ఉల్లితురుము కూడా వేసి ఎర్రగా వేపాలి. అందులోనే జీడిపప్పు, గసగసాల పేస్టుని వేసి సన్నని మంట మీద కలుపుతూ నూనె చిందేవరకు ఉడికించాలి. తర్వాత మంట పెంచి కూరగాయ ముక్కలు వేసి మసాలా అంతా పట్టేలా కలపాలి. పసుపు, కారం, గరం మసాల, ధనియాల పొడి, ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానికి ఒకటిన్నర కప్పుల నీళ్లు, కోవా కలిపి ఉడుకు రానివ్వాలి. తర్వాత మంట తగ్గించి కలుపుతూ 5 నిమిషాలు ఉడకనివ్వాలి. దింపేముందు క్రీం, కొత్తిమీర చల్లితే చాలు.

నహరి (ఆస్ట్రేలియన్)

కావలసిన పదార్థాలు

శుభ్రపరచిన గొర్రెకాళ్ల గిట్టలు - 6, నూనె - 1 కప్పు
ఉల్లిముక్కలు - 2 కప్పులు, అల్లంవెల్లుల్లి పేస్ట్ - 3 స్పూన్లు
పసుపు - పావు స్పూన్, ధనియాల పొడి - 1 1/2 స్పూన్లు
దాల్చినచెక్క పొడి - పావు స్పూన్, కారం - 1 స్పూన్, లవంగాలు - 6
నల్లయాలుకలు - 6, మ్యారోబోన్స్ - 8, నిమ్మరసం - పావు కప్పు
కొత్తిమీర - అరకప్పు , పుదీనా ఆకులు - 3 స్పూన్లు

తయారు చేసే పద్ధతి

బాండీలో నూనె వేసి కాగిన తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి ఎర్రగా వేపుకోవాలి. తర్వాత అందులోనే అల్లం వెల్లులి పేస్ట్, పసుపు, ధనియాల పొడి వేసి సన్నటి మంట మీద కలుపుతూ నూనె చిందేవరకు వేపాలి. తర్వాత దాల్చిన చెక్కపొడి, ఉప్పు, యాలుకల పొడి వేసి బాగా కలపాలి. అందులోనే గిట్టలను, మ్యారో బోన్లను జతచేసి ఆరు కప్పుల నీళ్లని పోసి బాగా కలిపి ఉడకబెట్టాలి. కొద్దిసేపు ఉడికిన తర్వాత మంట సిమ్‌లో పెట్టి దాదాపు గంట సేపు వాటిని ఉడకనివ్వాలి. తర్వాత నిమ్మరసం, కొత్తిమీర కలిపి మరో 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత పైన పొదీనా ఆకులతో గార్నిష్ చేసి వేడిగా వడ్డించాలి.



ఆఫ్రికన్ చికెన్

కావలసిన పదార్థాలు

చికెన్ - అరకిలో
ఆయిల్ - 3 స్పూన్లు
పచ్చిమిర్చి ముక్కలు - 1 స్పూన్
ఉల్లిపాయ ముక్కలు - పావు కప్పు, టమాటా పేస్ట్ - 2 స్పూన్లు
ఉప్పు - సరిపడా, మిరియాల పొడి - పావు స్పూన్
చిల్లీ సాస్ - పావు స్పూన్
పీనట్స్ - 2 స్పూన్లు, వెన్న- పావుకప్పు
నెయ్యి - 2 స్పూన్లు
(కూరగాయ ముక్కలు ఉడికించిన నీళ్లు) స్టాక్ లేక నీళ్లు - అరకప్పు

తయారు చేసే పద్ధతి

కళాయిలో సరిపడా ఆయిల్ పోసి చికెన్ ముక్కలను ఎర్రగా వేపుకుని పక్కన పెట్టుకోవాలి. వేపుకున్న నూనెని తీసేసి రెండు స్పూన్ల నెయ్యి వేసి ఉల్లిపాయ ముక్కలను వేపాలి. తర్వాత అందులోనే టమాటా పేస్ట్, మిరియాల పొడి, పచ్చిమిర్చి, చిల్లీసాస్, వెన్న, స్టాక్ వేసి రెండు నిమిషాలు వేయించాలి. తర్వాత చికెన్ ముక్కలను వేసి బాగా కలిపి సన్నని సెగమీద చక్కగా ఉడకనివ్వాలి.

వెండి తెరపై అనురాగాల పండుగ

ప్రతిబింబించే ఓ మాధ్యమం. ప్రతి ప్రేక్షకుడు సినిమాలో నడిచే సెంటిమెంటుకు తలొగ్గి తనను తాను చూసుకుంటాడు. పాత్రల్లో లీనమైనప్పడు అనుకోని ఆనందం, ఆవేశం, దుఃఖం కలగడం సహజం. వీటిని కలిగించడంలో సినిమా ఎనిమిది దశాబ్దాలుగా ప్రేక్షకుడికి చేరువై నిలిచింది. అక్కా తమ్ముడు, అన్నాచెల్లి అనురాగాలను పండించడంలో అనేక సినిమాలు పెద్ద సక్సెస్‌ని పొందాయి. ఇలాంటి బంధాలను చూసిన ప్రేక్షకులు చలించిపోవడమే కాదు తమ జీవన గమనాలను సరిదిద్దుకోవడం కూడా జరిగిందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు.

అన్నా చెల్లి, అక్కా తమ్ముడు మధ్యగల రక్తసంబంధంపై అనేక చిత్రాలు వచ్చాయి. ఈ పాత్రల్లో అగ్ర హీరోహీరోయిన్లు నటించి ప్రేక్షకులను రంజింపచేయడమే కాదు ఇలాంటి బంధం మాకూ వుంటే బావుణ్ను అనేలా చేస్తాయి. ఇలాంటి పాత్రలను నడిపించడంలో సినీరచయితల కృషి అభినందనీయం. రక్త సంబంధం నేపథ్యంలో వచ్చిన సినిమాలన్నీ భారీ విజయాలనే సొంతం చేసుకున్నాయి. అందుకే తరం మారినా నేటి వరకు ఇలాంటి సినిమాలు వస్తూనే వున్నాయి. వాటిని ప్రేక్షకులు ఎప్పటిలాగానే ఆదరిస్తూనే వున్నారు.

ఎన్టీఆర్ - సావిత్రి 'రక్తసంబంధం', ఏఎన్నార్ - చంద్రకళ 'బంగారు గాజులు', కృష్ణ - శోభన్‌బాబు - లక్ష్మి - చంద్రకళ 'పుట్టినిల్లు మెట్టినిల్లు', కృష్ణంరాజు - రాధిక 'పల్నాటి పౌరుషం', చిరంజీవి - రేవతి 'లంకేశ్వరుడు', బాలకృష్ణ - సీత 'ముద్దుల మావయ్య', నాగార్జున 'ఆజాద్', పవన్ కళ్యాణ్ 'అన్నవరం', మహేష్‌బాబు 'అర్జున్', జూనియర్ ఎన్టీఆర్ 'రాఖీ' వంటి సినిమాలు ఎన్నో అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా నిలిచాయి. ఇవే సినిమా కథాంశాలు అటుఇటుగా మారి అనేక సినిమాలు కూడా వచ్చాయి. ఎప్పుడూ కనిపించే అనుబంధం ఒక్కటే అయినా రచయితలు మలచిన పాత్ర తీరుతెన్నులను బట్టి రక్తసంబంధం నేటికీ కొత్తగానే కనిపిస్తుంది. సినిమా పరిశ్రమలో వందలాది చిత్రాలు అన్నా చెల్లెళ్ల అనురాగంపై టైటిల్స్ కలిగివచ్చినా మిగతా టైటిల్ చిత్రాల్లో కూడా ఈ బంధం కనిపించిన సందర్భాలు అనేకం. ఎందుకంటే కుటుంబనేపథ్యంతో రూపొందించబడిన ఏ చిత్రంలోనైనా ఈ సెంటిమెంట్ ఉండక మానదు. అన్నా చెల్లెళ్ల అనుబంధం హీరోతోనే ముడిపడి వుండాల్సిన అవసరం లేని సినిమాలు కూడా వచ్చాయి. అయితే మరోపాత్ర చెల్లెలను తన చెల్లెలు గా భావించి అనురాగం పంచే సన్నివేశాలు కూడా ప్రేక్షకుల చేత కన్నీళ్లు పెట్టించిన చిత్రాలు కూడా వున్నాయి.

అక్కకో, చెల్లికో పెళ్లి జరిగి మెట్టింటికి వెళ్లినప్పుడు అక్కడ ఆమె కష్టాలను ఎదుర్కొన్నప్పుడు తమ్ముడు, అన్నపాత్రలో కలిగే ఆవేశం, దుఃఖాలను ప్రదర్శించడంలో అగ్రహీరోలు సైతం శభాష్ అనిపించుకున్నారు. ఆప్యాయంగా పెంచుకున్న బంధాన్ని అన్యాయంగా విలన్ పాత్ర కాలరాసినప్పుడు రగిలిపోయే పాత్రల్లో, ప్రతీకారం తీర్చుకునే పాత్రల్లో హీరోలతో పాటు ప్రేక్షకులు సైతం రగిలిపోయిన సందర్భాలు అనేకం. అన్నా చెల్లెలి, అక్కా తమ్ముడిని విడదీసి మిగతా కుటుంబ బంధాల వల్ల వారు పడ్డ వ్యధ అనేక చిత్రాల్లో ప్రేక్షకుల చేత కన్నీరు పెట్టించాయి.

ఎన్టీఆర్ నటచిత్రాల్లో ఎ.వి.ఎమ్ "చిట్టిచెల్లెలు" అన్నాచెల్లెళ్ల అనురాగానికి పెద్దపీట వేసింది. తండ్రి దొంగతనం ముద్రతో జైలుపాలయ్యి దానికి కారణం కూతురేనని నిందిస్తాడు. అటు తల్లి లేక ఇటు తండ్రితోడు లేకుండా పోయిన తరువాత అన్నగా ఎన్టీఆర్ చెల్లెలు వాణిశ్రీని అపురూపంగా పెంచి హరనాథ్‌కిచ్చి పెళ్లి చేస్తాడు. కాని తిరిగి తండ్రే అనుకోని పరిస్థితుల్లో అల్లుడ్ని హత్య చేస్తాడు. ఈ విషయం తెలిస్తే చెల్లెలు ఎక్కడ తనకు దూరమై పోతుందనే అనుక్షణం మదనపడే పాత్రలో ఎన్టీఆర్ సినిమా ఆద్యంతం ప్రేక్షలుల చేత కన్నీరు పెట్టించాడు.

ఎన్టీఆర్ నట చరిత్రలో మరో మైలురాయి 'రక్తసంబంధం' ఎన్నో చిత్రాల్లో తనకు జోడిగా నటించిన సావిత్రిని ఎన్టీఆర్‌కి చెల్లెలుగా ఎంపిక చేయడం దర్శక నిర్మాతల గట్స్‌కి నిదర్శనం. దానిని ఛాలెంజ్‌గా తీసుకుని ఎన్టీఆర్ సావిత్రిలు పాత్రల్లో ఒదిగిపోయారు. ప్రేక్షకులు కూడా ఏ మాత్రం సంకోచం లేకుండా వారిని అన్నాచెల్లెళ్లుగా ఆదరించడం గమనార్హం! సావిత్రిని కాంతారావుకిచ్చి పెళ్లి చేసిన ఎన్టీఆర్ తర్వాత అనేక అవమానాలతో ఆ కుటుంబానికి దూరమౌతాడు. ఆనాటినుండి చెల్లెలి కోసం పిచ్చివాడిలా తపిస్తాడు. అన్నతో వియ్యమందుకోవాలన్న చెల్లి పాత్రధారి సావిత్రి కూడా అదే స్థాయిలో దుఃఖిస్తుంది. చివరకు అన్నా చెల్లెళ్లను ఎవరూ విడదీయలేరు అనే విధంగా చనిపోయి ఒకటౌతారు. ఎన్టీఆర్ నటించిన అన్నాచెల్లెళ్ల రక్తసంబధం. అయినప్పటికీ ప్రేక్షకుల నీరాజనాలందుకున్నాయి.

ఎన్టీఆర్, చంద్రకళ కాంబినేషన్‌లో వచ్చిన 'బంగారు గాజులు' సినిమా అన్నా చెల్లెల అనుగారాన్ని పంచడంలో లైట్ సెంటిమెంట్‌తో నడిచి మెప్పించింది. చెల్లెలికి గాజులు చేయించిన తర్వాత ఆమె కనుమరుగై తర్వాత అనుకోని సంఘటనలో సెంటిమెంట్ పండించడంలో అక్కినేని నటనకో



ప్రత్యేకత ఉంది.

ఏఎన్ఆర్ విజయనిర్మల కాంబినేషన్లో వచ్చిన అన్నా చెల్లెళ్ల మరో అనురాగాల సినిమా పూలరంగడు. జట్కాబండి తోలే పాత్రలో అక్కినేని అభినయం అద్భుతం. చెల్లెలు ప్రేమించిన వాడిని కాదనలేక పెళ్లి చేసి తరువాత అనేక అవమానాలతోపాటు జట్కాబండిని సైతం కోల్పోయే పాత్ర ప్రేక్షకులను కన్నీరు పెట్టిస్తుంది. మొత్తానికి కథ సుఖాంతం అవుతుంది. అక్కినేని అన్నాచెల్లెళ్ల అనుబంధాల సినిమాలు ఎన్ని చేసినా అవన్నీ ఎక్కువగా సుఖాంతబాటలో లైట్ సెంటిమెంటుతో నడిచాయి.

కృష్ణ, శోభన్‌బాబు నటించిన అన్నా చెల్లెల అనురాగబంధం 'పుట్టినిల్లు మెట్టినిల్లు' సినిమాలో అద్భుతంగా ఆవిష్కృతమైంది. ఎ.వి.ఎమ్ సంస్థ ద్వారా వీరికి లభించిన మరో పెద్ద హిట్ ఇది. కృష్ణ చెల్లెలు లక్ష్మిని శోభన్ బాబు, శోభన్‌బాబు చెల్లెలు చంద్రకళని కృష్ణ పెళ్లి చేసుకుంటారు. శోభన్‌బాబు కాపురంలో కలతలు వచ్చి లక్ష్మి పుట్టింటికి చేరినా కృష్ణ మాత్రం శోభన్‌బాబు చెల్లెలికి ఏవిధమైన కష్టాలు పెట్టకుండా చూసుకోవడమే కాదు, చెల్లెలి కాపురాన్ని కూడా సరిదిద్ది ప్రేక్షకుల చేత అన్నయ్యగా ఎక్కువ మార్కులు కొట్టేస్తాడు ఈ చిత్రంలో.

కృష్ణ, శోభన్‌బాబు విడివిడిగా అనేక అన్నా చెల్లి అనురాగాల చిత్రాల్లో నటించి మెప్పించారు. బంగారు గాజులకు అనుకరణగా వచ్చిన శోభన్‌బాబు సుమలత 'డ్రైవర్‌బాబు' కూడా మంచి విజయం సాధించింది. కృష్ణంరాజు, రాధిక నటించిన పల్నాటి పౌరుషం కూడా అన్నా చెల్లి మధ్య అనురాగానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచింది. ఈ సినిమాకు ఎ.ఆర్.రెహమాన్ సంగీతం సమకూర్చడం విశేషం. పల్లె నేపథ్యంలో కృష్ణంరాజుకి తన బావ చరణ్‌రాజ్‌కి మధ్య జరిగే అంతర్యుద్ధం వల్ల చెల్లెలి పాత్రలో రాధిక నలిగిపోతూ అద్భుతంగా నటించింది. 'రెబల్‌స్టార్' స్థాయిలోనే ఈచిత్రం సెంటిమెంట్ ఉండడం గమనార్హం!

చిరంజీవి నటించిన అన్నా చెల్లెళ్ల అనురాగాల చిత్రాల్లో 'లంకేశ్వరుడు' అనుకున్న విజయం సాధించక పోయినా ప్రశంసలు అందుకుంది. గీతా ఆర్ట్ బ్యానర్‌పై నిర్మించిన 'విజేత' చిత్రంలో అల్లరి చిల్లరగా ప్రవర్తించే చిరంజీవి చివరి సన్నివేశంలో చెల్లెలి పెళ్లి కోసం కిడ్నీని దానం చేసి (అమ్ముకోవడం) కట్నం ఇవ్వడంతో సినిమాలో అన్నా చెల్లెలి అనురాగంతో పాటు కుటుంబ బంధాలు ప్రేక్షకుల చేత కన్నీరు పెట్టిస్తాయి. చిరంజీవి ఎన్ని సినిమాల్లో అన్నా చెల్లి అనుబంధాలను ప్రదర్శించినా 'విజేత' తెచ్చిన కీర్తేవేరు. ఐదుగురు చెల్లెళ్లతో 'హిట్లర్' సినిమాలో చిరు అద్భుతమైన నటన ప్రదర్శించారు.

బాలకృష్ణ అన్నా చెల్లెలి అనురాగంతో ఎన్ని సినిమాల్లో నటించినా భార్గవ్ ఆర్ట్ బ్యానర్‌పై వచ్చిన 'ముద్దుల మావయ్య'లో ప్రేక్షకుల చేత కన్నీరు పెట్టించాడు. చెల్లెలు సీతకు పెళ్లి చేసి అనేక అవమానాలను, ఇబ్బందులను ఎదుర్కొని ఆఖరికి ముద్దుల చెల్లెలిని కోల్పోతాడు. రికార్డులను బ్రేక్‌చేసిన సినిమాగా పేరు పొందడంతో పాటు మహిళా ప్రేక్షకుల నీరాజనాలను అత్యధికంగా అందుకున్న చిత్రంగా బాలకృష్ణ కెరీర్‌లో ఇప్పటికీ మిగిలిపోయింది చిత్రం.

నాగార్జున 'ఆజాద్' సినిమాలో చెల్లెలు పెళ్లికోసం పట్నం వచ్చి అనుకోని పరిస్థితుల్లో ఆజాద్‌గా మారిపోవడం ఆసక్తి కలిగించింది. చెల్లెలిని కోల్పోవడంతో విలన్‌పై ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు దేశానికి మేలు చేసే పాత్రలో నాగార్జున ప్రశంసలు అందుకున్నారు. వైజయంతీ మూవీస్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబడిన ఈ చిత్రం అన్నా చెల్లెళ్ల సెంటిమెంటు కంటే దేశ క్షేమానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లు కనిపిస్తుంది.

కృష్ణవంశీ దర్శకత్వంలో జూ.ఎన్టీఆర్ నటించిన ప్రతీకార హింసాత్మక చిత్రంగా ముద్ర పడిన చిత్రం 'రాఖీ'. ఇందులో అన్నా చెల్లెళ్ల అనురాగాలను చూపించినా, అన చెల్లెలిని అంత కిరాతకంగా చంపిన వారిపై ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు అలాంటి అన్యాయానికి గురైన చెల్లెళ్ల కోసం హత్యలు చేసే పాత్రలో జూ.ఎన్టీఆర్ చేశారు. అనుకున్నంత స్థాయిలో విజయం సాధించలేకపోయినా నటనపరంగా బానేవుంది. అనురాగాల పండుగకు ప్రతీకగా నిలిచిన రక్షాబంధన్ పేరునే ఈ సినిమాకు (రాఖీ) పెట్టడం మహిళాదరణకు నోచుకుంది. మహేష్ బాబు 'అర్జున్', పవన్ కళ్యాణ్ 'అన్నవరం' కూడా అన్నా చెల్లెలు సెంటిమెంట్‌తో నడిచాయి. అయితే వీటిలో హింస శాతం ఎక్కువగా కనిపించడంతో ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. అయినా కలెక్షన్ పరంగా ఈరెండు చిత్రాలు రాబట్టగలిగాయి. అయితే అర్జున్‌లో మహేష్‌బాబు తన అక్కకోసం, అన్నవరంలో పవన్ కళ్యాణ్ తన చెల్లెలికోసం ఆరాటపడే సన్నివేశాలు పండాయి.

సినిమా పరిశ్రమలో ఈ సెంటిమెంట్‌కి ఎప్పుడూ పెద్ద పీట వేస్తూనే వుంటాయి. అందుకే అగ్రహీరో అయినా అప్ కమింగ్ హీరో అయినా ఏదో సందర్భంలో ఈ సెంటిమెంట్‌ని సినిమాలో పండించినవారే. ఒకప్పుడు కుటుంబకథలు ఎక్కువగా చూసేవారు. అప్పుడు ఆయా సినిమాల్లో అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల సెంటిమెంటు కనిపించేది. కానీ నేడు అలాంటి చిత్రాలు అడపాదడపా రావడంతో పాటు మోడ్రన్ సెంటిమెంట్ కనిపిస్తుంది. ఈ పరంపరలో పవన్‌కళ్యాణ్ 'తొలిప్రేమ', సిద్ధార్థ్ 'బొమ్మరిల్లు' ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. 'వాసు' సినిమాలో వెంకటేష్ చెల్లెలు సెంటిమెంటుని పండించినా ఆ సినిమా 'తొలిప్రేమ'కు అనుకరణగా కనిపించడంతో అంతగా వర్కవుట్ కాలేదు. అయినప్పటికీ చూసిన వారంతా ఓకే చెప్పారు.

అన్నయ్య కలలే పండెను.. చెల్లాయి మనసే నిండెను.., అన్నా నీ అనురాగం ఎన్నో జన్మల పుణ్యఫలం..., ఒక కొమ్మకు పూసిన పువ్వులం.. అనురాగం నీదేలే..., అన్నయ్యా అంటే ఎదురవనా.. వంటి ఎన్నో అన్నా చెల్లెళ్ల అనురాగానికి దర్పణంగా నిలిచే పాటలను పాటల రచయితలు అందించారు, అందిస్తున్నారు. అన్నాచెల్లెల అనురాగాన్ని వర్ణించడానికి పదాల పూదోట రకరకాలుగా విరబూస్తూనే వుంది. వాటిని ప్రేక్షకులు ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ఆస్వాదిస్తూనే వున్నారు.

శ్రావణమాసంలో వచ్చే అనురాగాల పండుగ రక్షాబంధన్‌ని ప్రతిబింబించే సినిమాలను తీయడంలో దర్శకనిర్మాతలు, వాటిని పండించడంలో తారలు ఎప్పుడూ ముందుంటారు. కుటుంబ బంధాలను పండించే సినిమాలు సరైన రీతిలో నిర్మిస్తే వాటిని ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. అందుకోసం సరైన పంథాలో కృషి చేసే నిర్మాణ సంస్థలకు కాసుల వర్షం ఎప్పుడూ తప్పదు. సెంటిమెంటుకి పట్టాభిషేకం చేయని ప్రేక్షకుడు ఉండడన్నది నగ్నసత్యం. ★

క్రైమ్ కథ



లారీ డ్రయివర్

అప్పుడే ఫోన్‌వచ్చింది మినిస్టర్‌గారి పిఏ నుంచి "చోటా భయ్యాకు మెరుగైన వైద్యం అందించమని అతడి బంధువులు కోరుతుంటే మధ్యలో మీరు తగలకండి. మీ బందోబస్తు మీరు చేయండి"

పోలీసులు అయిష్టంగానే సరేనన్నారు. రతన్‌సింగ్ అంతవరకు ఓపికమీద ఉన్నాడు. జేబులోంచి నాటు పిస్తోలు తీసి చోటా భయ్యాను కాల్చి చంపేసాడు.

అర్ధరాత్రి ఎన్‌హెచ్-5 లారీ స్పీడుగా పోతోంది. ఎలాగైనా తెల్లారేసరికి గమ్యం చేరాలనే ఆశలో ఉన్నాడు డ్రయివర్ రతన్‌సింగ్. క్లీనర్ తన పక్కనే ఆదమరిచి నిద్రపోతున్నాడు. కనురెప్పలు పడేవరకు సాగిపోదామనే స్పీడుగా పోతున్నాడు.

అకస్మాత్తుగా రోడ్డుమీద పడున్న బాడీ కన్పించింది.

సడన్‌బ్రేకుతో ఆపాడు.లేకుంటే టైర్లు ఆబాడీని నజ్జుచేసేవి.

లారీ హెడ్‌లైట్ల వెలుగులో రక్తపుమడుగులో పడున్న బాడీ పక్కన ఏ వాహనం లేదు.యాక్సిడెంటు అనుకోవడానికి లేదు. రోడ్డుమీద నడుస్తున్నవాడిని ఏవాహనమో గుద్దుకుని పోయి ఉంటుందనుకుని కిందకు దిగాడు.

బాడీ ఊపిరి పీలుస్తోంది. గతుక్కుమన్నాడు. ఈరోడ్డులో ఈరాత్రిమీద ఎవరు ఆపరు సరికదా బాడీని నజ్జుఅయిపోయేది. వెంటనే బాడీని పైకి లేవదీసి రోడ్డుపక్కకు తీశాడు. తాను ఎక్కడ ఉన్నది తెలుసుకుని వెంటనే సమీపంలో ఉన్న పోలీసులకు సమాచారం అందించాడు.

పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు నువ్వెవరవు?అని ఆరా తీశారు. రాంగ్ అడ్రసు ఇచ్చాడు. పోలీసులతో తంటా పడలేం ఆ కోర్టులు చుట్టూ తిరిగి చావాలని అలా చెప్పాడు. సరే, మేము రావడానికి కొంత సమయం పడుతుంది. నీవున్న స్పాట్‌లోకి అంబులెన్సు వస్తుందని చెప్పారు.

రతన్‌సింగ్ వెంటనే లారీ నెంబర్‌ప్లేట్లపై రోడ్డుపక్కనే చెరువు ఒడ్డున ఉన్న బురదమట్టిని తెచ్చి రాసేశాడు.ఆతర్వాత లారీలో కూర్చున్నాడు.అంబులెన్సు వచ్చింది.వారికి చూపించాడు. నువ్వు పోలీస్‌ఠాణాకు రావాలి అని చెప్పారు.మీ వెనుకనే వస్తాను అని చెప్పి అంబులెన్సు వెనుకనే పోనిచ్చాడు. కొంతదూరం వెళ్లాక లారీ దిశ మారిపోయింది.

తెల్లారేసరికి రతన్‌సింగ్ తన గమ్యం చేరుకున్నాడు. నిద్ర లేమి వలన కళ్లుమూతలు పడుతుంటే లారీలో సరుకు అన్‌లోడయ్యాక ఒకదాబాలో నిద్రపోయి మధ్యాహ్నం లేచాడు. అప్పుడు ఆదాబాలో టీవీలో న్యూస్ చూశాడు. గతరాత్రి రోడ్డుమీద కత్తి పోటుకు గురయిన కరడుగట్టిన నేరగాడు చోటాభయ్యా పడుండగా ఒకలారీ డ్రయివర్ పోలీసులకు సమాచారమందించి రక్షించాడు. లేకుంటే ఆరోడ్డుమీద చోటాభయ్య శరీరం వాహనాల చక్రాల కింద నజ్జు అయ్యేది. అయితే రక్షించిన డ్రయివర్ ఎందుకో పోలీసులకు కలియకుండానే లారీతో పారిపోయాడు. అతడికోసం పోలీసులు గాలిస్తున్నారు. చోటాభయ్యా ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు. ఇది ఛానల్‌లో వస్తున్న వార్త.

రతన్‌సింగ్ గతుక్కుమన్నాడు. తాను రక్షించింది నేరగాడ్నా అని అనుకున్నాడు. మరో ఛానల్‌లో చోటాభయ్య ఫోటో చూపించారు. అతడి పాతకథనం కూడా చూపించారు. ఈసారి రతన్‌లాల్ టెన్షన్‌లో పడ్డాడు. చోటాభయ్య అంటే రౌడీ మున్నానా, అరే బద్మాష్ ఇంకా బతికున్నావా? ఒంటరిగా ఉన్న నా భార్యను చంపి డబ్బు తీసుకుని తప్పించుకు పోయావు. ఎంతని వెతికాను. దొరికితే కత్తికో కండగా చంపేయాలనుకున్నాను. అయ్యో నాచేత్తో ఆ బద్మాష్‌ను రక్షించానా అని పిడికిళ్లు బిగించాడు.

వెంటనే ఒక దృఢనిర్ణయానికి వచ్చాడు.

పోలీసులకు ఫోన్‌చేసి "నేను వస్తున్నాను. తప్పించుకుని పోలేదు" అని చెప్పి లారీని వెనక్కితిప్పి పోలీస్‌ఠాణాకు వెళ్లాడు. పోలీసులు ధుమధుమలాడారు."నీవు మానవతావాదివా? అనవసరంగా ఆ బద్మాష్‌ను రక్షించావు. వాడు కరడుగట్టిన నరహంతకుడు వాడిని ఎవడో పొడిచి రోడ్డుమీద పడేసారు. నువ్వు పక్క నుంచి నీ లారీ తీసుకుపోతే సరిపోయేది. మరోలారీ వాడిమీద నుంచి పోయేది. అలా వాడి పీడ విరగడయ్యేది" కోపాన్ని ప్రదర్శించారు.

"వాడ్ని ఒకసారి చూడాలి. ఆసుపత్రికి తీసుకుపొండి సార్. నేను రక్షించింది రాక్షసుడినైనా మనిషే కదా సార్" అని చెప్పేసరికి పోలీసులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

ఈలోగా ఆసుపత్రి నుంచి ఫోను వచ్చింది. "సార్ చోటాభయ్యాకు మెరుగైన వైద్యానికి వేరే ఆసుపత్రికి తీసుకుపోతామంటున్నారు. మీరు వస్తే డిశ్చార్జి ఇచ్చేస్తాం"

పోలీసు అధికార్లు, రతన్‌సింగ్ ఆసుపత్రికి వెళ్లారు.

అక్కడ చోటాభయ్యా పక్కనే ఇద్దరు బంధువులమని గూండాలిద్దరున్నారు. వారు వేరే ఆసుపత్రి అంటున్నారు.

"వీడు నేరగాడు. వీడిని బతికించేసి కోర్టులో నిలపాలి. వీడికెలాంటి వైద్యం చేయించాలో మాకుతెలుసు. తప్పించుకుని పోదామంటే షూట్ చేసేస్తాం" తీవ్రంగా హెచ్చరించాడు పోలీస్ అధికారి.

అప్పుడే ఫోన్‌వచ్చింది మినిస్టర్‌గారి పిఏ నుంచి "చోటా భయ్యాకు మెరుగైన వైద్యం అందించమని అతడి బంధువులు కోరుతుంటే మధ్యలో మీరు తగలకండి. మీ బందోబస్తు మీరు చేయండి"

పోలీసులు అయిష్టంగానే సరేనన్నారు. రతన్‌సింగ్ అంతవరకు ఓపికమీద ఉన్నాడు. జేబులోంచి నాటు పిస్తోలు తీసి చోటా భయ్యాను కాల్చి చంపేసాడు.

"సార్ వీడిని రాత్రి రోడ్డుమీద చూడలేదు. లేకుంటే అక్కడే లారీ ఎక్కించి చంపేద్దును. నాభార్యను అమానుషంగా చంపిన వీడికోసం ఎన్నోచోట్లు వెతికాను. వీడికోసమే ఈ పిస్తోలు కొన్నాను. కాలం నాతో వీడిని రక్షింపచేసింది. నాతో పరిసమాప్తం చేసింది" అని పిస్తోలు పోలీసులకు అందించాడు.

-యర్నాగుల సుధాకరరావు

ఒకే ఒక్కడు

ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ మనకు ప్రత్యేకమైనది. ఇండియన్ ఐడల్ -5 విజేతగా ఒక తెలుగు తేజం ఎంపికైన శుభదినమది. రాష్ట్రంలోని సంగీత ప్రియులంతా పులకించిపోయిన సందర్భమది. మరి ఆ పోటీలో గెలుపొందడమంటే చిన్న విషయమా. దేశవ్యాప్తంగా జరిగిన ఆడిషన్స్‌కు అనూహ్యంగా స్పందించి పోటీ పడ్డారు. అందునా సునిధి చౌహాన్, సలీమ్ మర్చంట్, అనూ మాలిక్ వంటి ఉద్దండులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన పోటీలో నెగ్గుకురావడమంటే మాటలా! ఎంతో టాలెంట్ వుండాలి. దానికి తోడు విజయం సాధించాలన్న పట్టుదల, కృషి కావాలి. ఇవేకాక అభిమానగణం ఆమోదముద్ర లభించాలి. అన్నీ పుష్కలంగా వున్నందునే మన శ్రీరామ్‌చంద్ర విజేతగా నిలిచాడు. ఒక తెలుగు వాడి సత్తాను యావత్ భారత దేశానికి చాటి చెప్పాడు.

హైదరాబాద్ నగరానికి చెందిన 24 సంవత్సరాల ప్రొఫెషనల్ సింగర్ శ్రీరామ్. తనకు చిన్నతనం నుంచీ పాటలంటే ప్రాణం. స్కూల్లో చదువుతున్నప్పుడే పాటలు పాడుతూ మంచి పేరు తెచ్చుకున్నాడు. కాలేజీలోకి అడుగెట్టాక ప్రొఫెషనల్‌గా శిక్షణ తీసుకున్నాడు. అనేక మ్యూజిక్ షోలలో పాల్గొనడంతో అతని ప్రతిభ మరింత మెరుగైంది.

ఎన్నో విజయాలు

2007లో ఈటీవీ నిర్వహించిన 'సై' సింగర్ కార్యక్రమం రన్నర్‌గా నిలిచారు. 2008లో 'ఒక్కరే' విజేతగా అందరి మన్ననలు అందుకున్నారు. స్టార్ ప్లస్ 'వాయిస్ ఆఫ్ ఇండియా'లో సెమీ ఫైనలిస్టుగా నిలిచారు. బిగ్ ఎఫ్ఎం నిర్వహించిన వాయిస్ ఆఫ్ ఆంధ్ర' అవార్డు సొంతం చేసుకున్నారు. ఇవేనా! సింగపూర్, దుబాయ్, లండన్ వంటి దేశాల్లో శ్రీరామ్ 80 వరకు స్టేజ్ షోలు ఇచ్చారు. 'అష్టాచెమ్మా'తో సహా45 తెలుగు చిత్రాల్లో పాడారు. ఒక హిందీ ప్రయివేట్ ఆల్బమ్ రూపొందించారు. 28 ఆధ్యాత్మిక ఆల్బమ్‌లలో పాడి గాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్ చిత్రంకోసం శ్రేయాఘోషల్‌తో కలిసి ఓ పాట పాడారు. ఆ అనుభూతి మర్చిపోలేనిదని చెప్తారు శ్రీరామ్. ఇప్పటి వరకు సంగీత దర్శకులు కోటి, రమణగోగుల, అనూప్ రూబెన్స్, ఆర్.పి.పట్నాయక్‌తో కలిసి పనిచేసి పలు రకాల పాటలు పాడారు. తెలుగు చిత్రపరిశ్రమలో ప్రముఖ సంగీత దర్శకులందరితో పనిచేయడం తనకు మరపురాని అనుభవం అంటారు.

రియాల్టీ షో

ఇండియన్ ఐడల్ పోటీలు 2004లో మొదటిసారి ప్రారంభమయ్యాయి. ఇండియన్ ఐడల్-2 పోటీలో హైదరాబాదీ సింగర్ కారుణ్య రన్నరప్‌గా నిలిచారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇండియన్ ఐడల్-5 ప్రారంభమైనప్పుడు సంగీత ప్రియులందరికీ బహుశా కారుణ్యే గుర్తొచ్చి వుంటాడు. ఈసారైనా మన తెలుగోడు విజయం సాధిస్తాడా? లేక అప్పటిలాగే అక్కడే ఆగిపోతాడా? అని ఒకటే భయం. అయితే ఈసారి పోటీ కూడా విపరీతంగానే వుంది. విజేతకు సోనీ టీవీతో కోటి రూపాయల విలువచేసే కాంట్రాక్ట్ లభిస్తుందని తెలిశాక పోటీ మామూలుగా వుంటుందా చెప్పండి. పైగా యష్‌రాజ్ ఫిల్మ్స్ వారి రాబోయే చిత్రంలో కూడా ప్లేబాక్ సింగర్‌గా పాడే అవకాశం వస్తుంది మరి. దేశవ్యాప్తంగా లక్షా ఎనభైవేల మంది పోటీ పడ్డారు.

శ్రీరామ్‌కు ఇండియన్ ఐడల్-5 పోటీలో విజయం ఊరికే వచ్చిపడలా! అంత మంది గాయకులతో పోటీ పడి తన సత్తా ఏంటో నిరూపించుకున్నారు. రకరకాల వడపోతల్లో ఇంతమందిలోంచి 150 మంది మిగిలారు. రకరకాల స్థాయిల్లో జరిగిన ఎలిమినేషన్లలో భూమి త్రివేది, రాకేశ్ మణి, శ్రీరామ్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. అంతిమంగా ఆ ఇద్దరిని ఓడించి శ్రీరామ్ విజేతగా నిల్చారు. శ్రీరామ్ సుస్వరానికి అభిమానుల ఓట్లు తోడవ్వడంతో ఈ విజయం సులభమైంది. ప్రస్తుతం అతని దృష్టంతా బాలీవుడ్‌పైనే వుంది. అక్కడ మంచి ప్లేబాక్ సింగర్‌గా పేరుతెచ్చుకోవాలని తపన. ఎఆర్ రెహమాన్ వంటి గొప్ప సంగీత దర్శకులతో పనిచేయాలన్నది చిరకాల కోరిక. అవన్నీ తీరే సమయం, అవకాశం ఇప్పుడు శ్రీరామ్‌కు ఇండియన్ ఐడల్-5 రూపంలో అందింది.

నిబంధనలు

ఇండియన్ ఐడల్-5కు పోటీకి నిబంధనలు చాలానే వున్నాయి. కుటుంబానికి పూర్తిగా దూరంగా వుండాల్సి వచ్చింది. వారానికి ఒకసారి అదీ పది నిముషాలు మాత్రమే కుటుంబసభ్యులతో మాట్లాడే వీలుండేది. అయితే ఆ కాసేపట్లోను పోటీ గురించి ఒక్కమాట కూడా రాకూడదు. ఫోన్ ఎప్పుడు మోగుతుందో కూడా తెలీదు. దాంతో కుటుంబసభ్యులు ఫోన్ కోసం నిద్ర లేకుండా ఎదురుచూడాల్సివచ్చేది.

ప్రముఖులను మెప్పించి...

ఈ పోటీకి విచ్చేసిన ప్రముఖులను శ్రీరామ్ తన గానంతో ఆకట్టుకోవడమే కాదు. పాత జ్ఞాపకాలను కూడా గుర్తు చేసేవారు. సంజయ్‌దత్‌తో ఏకంగా కన్నీరే పెట్టించారు. శంకర్ మహదేవన్ చేత రెండవసారి అడిగించుకుని మరీ బ్రీత్‌లెస్‌సాంగ్‌ను పాడారు. తన పాటతో ధర్మేంద్ర వంటి స్టార్‌ని భావోద్వేగానికి గురయ్యేలా చేశారు. ఏమైతేనేం ఈ రియాల్టీ షో చివరి ఎపిసోడ్‌లో శుభం కార్డు వేసిన ఘనత మాత్రం మన శ్రీరామ్‌దే.

ప్రకాశం పిల్లోడే

ఏ రంగంలోనైనా కానివ్వండి. విజయం సాధించింది మనవాడని తెలిస్తే కలిగే సంతోషం అంతా ఇంతా కాదు. సరిగ్గా శ్రీరామ్ విషయంలో అదే జరిగింది. శ్రీరామ్ తాతగారు మైనంపాటి వీరరాఘవశర్మగారిది తిమ్మాయపాలెం. స్థానికులు ఆయనను అభిమానంగా శర్మ మాష్టారని పిల్చేవారు. 40 ఏళ్ల కిందట తిమ్మాయపాలెం వదిలి ఆ కుటుంబం అద్దంకి చేరింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా చేశారు. తర్వాత ఎంఇఒగా పదోన్నతి పొందారు. ఇటీవలే ఆయన చనిపోయారు. ఆయన నల్గురు కుమారుల్లో ఎంవిఎస్ ప్రసాద్ ఒకరు. ఆయన ప్రస్తుతం హైకోర్టులో న్యాయవాది. తల్లి విజయలక్ష్మి గృహిణి. గానగాంధర్వుడు శ్రీరామ్ వీరి కుమారుడే. శ్రీరామ్‌కు చక్కటి స్వరం వుందని మొదట గుర్తించింది ఆయనే. నాలుగేళ్ల వయసులోనే హైదరాబాద్ చేరారు. పసితనం నుంచే సంగీతశిక్షణ మొదలెట్టారు. తన పదవ ఏట మేనమామల ద్వారా రవీంద్రభారతిలో తన ప్రతిభను ప్రదర్శించారు. తన పాటతో సభికులను ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లోని రామదాసు సంగీత విద్యాలయంలో కర్ణాటక శాస్త్రీయ సంగీతం, హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం నేర్చుకున్నారు. తర్వాత పాశ్చాత్య సంగీతం నేర్చుకున్నారు. ముంబైలో గౌతమ్ ముఖర్జీ దగ్గర హిందూస్థానీ సాధన చేశారు. కష్టే ఫలి అని పెద్దలు అనుభవం మీదే చెప్పారు మరి.

- కె. సాహిల్

జారవాలు

అనుకోకుండా గత సంవత్సరం అండమాన్ నికోబార్ దీవుల్లో సర్వే చేయాల్సి వచ్చింది. అందుకోసం కొద్దిరోజులపాటు ఆ దీవుల్లో పర్యటించాం. ఆ సమయంలో అక్కడి ఆదిమజాతి తెగల గురించి విన్నాను. జారవాలు, ఓంగీలు అందులో ముఖ్యమైన తెగలు. వారిని కలిసి మాట్లాడాను. ఆ తర్వాత ఈ జాతుల స్థితిగతుల గురించి ఆలోచించకపోతే ఈ జీవితానికి అర్థంలేదనిపించింది. నాగరిక ప్రపంచానికి వారి గురించి తెలియచేసి వారి మనుగడకు సాయపడాలనిపించింది.

అండమాన్ నికోబార్ దీవులు ఆదిమవాసులు

ఓంగీలు

- ప్రొ॥ ఎం.ప్రసాదరావు

అండమాన్ నికోబార్ దీవుల పొడవు సుమారు 700 కిలోమీటర్లు. విస్తీర్ణం 8,293 చదరపు కిలోమీటర్లు. ఇక్కడి ఆదిమ జాతి తెగల్లో గ్రేట్ అండమానీలు, ఓంగీలు, సెంటినెలీలు, జారవాలు, షాంపెన్‌లు, నికోబరీలు వున్నారు. ఈ దీవుల్లో ఎప్పుడు ఏ విధంగా మొట్టమొదటగా ప్రజలు ఉద్భవించారో మాత్రం అంతుపట్టని ప్రశ్న. తవ్వకాల్లో బయటపడిన ఆధారాల ప్రకారం కనీసం రెండు మిలియన్ల సంవత్సరాల నుంచి ఈ జాతులు జీవిస్తున్నట్లు ఆధారాలున్నాయి. ప్రస్తుతం వారి మొత్తం సంఖ్య 800 కంటే తక్కువ. వీరిలో ముఖ్యంగా గ్రేట్ అండమానీలు, ఓంగిలు, సెంటినెలీలు, జారవాలు తొందరలో ఈ భూగోళం నుంచే కనుమరుగయ్యే ప్రమాదం పొంచి వుంది. అందుకే ఇక్కడ ఆదిమతెగలకు సంబంధించి చావుపుట్టుకల్లో ఏది జరిగినా సంచలన వార్తే. పత్రికల్లో ప్రముఖంగా స్థానం సంపాదించుకుంటాయి. మరి వారి జనాభా వుండేకొద్దీ తగ్గిపోతోంది. ఆ తెగలే అంతరించే దశకు చేరుకున్నాయి. అందుకే ప్రాణం పోయినా వార్తే. ప్రాణం పోసుకున్నా వార్తే. మేం అక్కడ పర్యటించిన సమయంలో ఎనిమిది మంది ఓంగి ఆదివాసీయులు చనిపోయారు. ఈ అడవుల్లోని మారుమూలల్లో దొంగసారా బట్టీలు వందలాదిగా వున్నాయి. ఇవి మెథనాల్‌ను అసాధారణ స్థాయిలో కలపడంవల్ల సారా విషంగా మారుతుంది. అలాంటి సీసాలు దీవుల దగ్గరలో, సముద్రంలో పారేస్తే వాటిని తాగకూడదన్న విషయం తెలీని అమాయకులు ఆదివాసీయులు.



అండమాన్ నికోబార్ అనగానే గుర్తొచ్చే అంశాలు రెండున్నాయి. ఒకటి స్వాతంత్ర్య సమరయోధులను హింసించి చంపడానికి బ్రిటిష్ వారు నిర్మించిన సెల్యులార్ జైలు. రెండవది స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా ఆదిమజాతి అయిన అండమానీలు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస విధాన కొనసాగింపుకూ, అణచివేతకూ, పగతీర్చుకునే విధానానికి వ్యతిరేకంగా ఎంతో ధైర్యసాహసాలతో 1859 మే 17న చేసిన అబర్‌డీన్ యుద్ధం. ఈ సెల్యులార్ జైలు బ్రిటిష్ వారి అత్యాచారాలకు వారి అరాచకాలకు వ్యతిరేకంగా భారతీయుల వీరత్వానికి, మూగతనానికి చెప్పలేని బాధలకు, అణిచివేతకు కరిగిపోని తరిగిపోని నిప్పులాంటి విప్లవకారుల వ్యధలకు సాక్షి. ఈ జైల్లో 698 సెల్స్ వున్నాయి. అన్నీ కూడా 13.6×7.6 కొలతలతో వుంటాయి. ఈ ఏకత్వ లక్షణంతోనే జైలుకాపేరు వచ్చింది. దీన్ని నిర్మించడానికి పదేళ్ల పట్టింది. 5,17,352 రూపాయల ఖర్చయింది. శిక్ష నిమిత్తం ఇక్కడకు పంపిన స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులు, ఇతర నేరస్తులు ...ఎవరైనా సరే తప్పించుకుపోవడానికి వీలు లేకుండా కట్టారు. ఇందులో నిర్బంధించిన వారిని దఫదఫాలుగా అమానుషంగా హింసించి చిత్రహింసలు పెట్టి ఉరితీసేవారు. స్వాతంత్ర్య సమరయోధుడు రాఘవాచార్యులు ఇక్కడ జైలు జీవితం గడిపినట్టు మనకు తెలుస్తుంది. అక్కడి జైలు గోడలమీద పేర్లను పరిశీలిస్తే వారి పేరూ కనిపిస్తుంది. ఎవరైనా ఇక్కడినుంచి పారిపోవాలని ప్రయత్నిస్తే వారిజీవితం ఉరితో సమాప్తమౌతుంది. 1943లో ప్రభుత్వ ప్రొవిన్షియల్ అధిపతిగా నేతాజీ ఈ దీవులను సందర్శించారు. అప్పుడాయన సెల్యూలార్ జైలును కూడా చూశారు. ఆయన స్పందన మేరకు అప్పటినుంచి సరైన విచారణ లేకుండా ఖైదీలను శిక్షించడం ఆపేశారు. మొరార్జీదేశాయ్ దేశప్రధానిగా ఎంపికయ్యాక జైలును జాతికి అంకితమిచ్చారు.



సెల్యులార్ జైలు

అబర్డీన్ యుద్ధం

గ్రేట్ అండమానీ తెగవారు మాతృభూమిని బ్రిటిష్‌వారి కబంధ హస్తాలనుంచి విముక్తి చేయడానికి చేసిన యుద్ధం. స్థానిక ఆదిమ తెగలు, వేల సంవత్సరాల నుంచి నివాసముంటున్న తమ సొంత భూమిని ఆక్రమించిన పరాయివారాని తరిమివేయడానికి ప్రారంభించిన స్వేచ్ఛా కాంక్షిత యుద్ధం. వీరు సముద్రతీరమార్గాన బ్రిటిష్‌వారితో పోరాడ్డానికి 1859 మే 17న బయలుదేరారు. అది ఒక విధంగా అసమ యుద్ధం. ఎందుకంటే వీరు బాణాలతో, వారు తుపాకులతో చేసిన యుద్ధం. ఆ రణరంగంలో ఎందరు ఆదివాసీలు విచక్షణారహితంగా కాల్పులకు గురయ్యారో తెలీదు. మరణించగా మిగిలినవారిని తిరిగి అడవిలోకి పంపేశారు. ఇదే చరిత్రలో అబర్డీన్‌యుద్ధంగా మిగిలిపోయింది.

పగడాల దీవులు

ప్రపంచం ఇండియాను చూసి గర్వపడే అంశం ఇక్కడి



అండమాన్ నికోబార్ దీవులు

సముద్రంలో నిర్మితమైన కోరల్స్. అందుకనే ఈ ప్రాంతాన్ని బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ దీవులను తెలియాడుతున్న స్వర్గంలా అభివర్ణించారు. చిన్నచిన్న నత్తగుల్లలు, తాబేళ్లు, పెద్దపెద్ద చేపలు, షార్క్‌లు మొదలైనవి వాటిపైన వుండే శంఖాలు, చెట్లు, జీవరాసుల అస్తిపంజరాల ఉత్పత్తిలో వేల సంవత్సరాలు పేరుకుపోయిన వాటిలో సముద్రం అడుగున సుమారు 46 మీటర్ల లోతులో చిన్న చిన్న అలల్లో ఇవి వున్నాయి. ఒక తరం తర్వాత ఒంకో తరం అనేక తరాలు ఇవి అంతమైన తరువాత ఒకదాని మీద ఒకటి పేరుకుపోయి అనేక మైళ్ల పొడవున విస్తరించి అవి అనేక జీవరాసులకు నిలయంగా కూడా వున్నాయి. వీటిల్లో బైక్ కోరల్, ఫింగర్ కోరల్, ఎన్‌ట్లర్ కోరల్, ఫ్లేట్‌కోరల్, వసె కోరల్, లెదర్ కోరల్ మొదలైనవి వున్నాయి. ఈ కోరల్సు లేకపోతే ప్రపంచంలోనే అత్యంత విలువైన వివిధరకాల సముద్ర జీవరాసులను కోల్పోయేవాళ్లం. వీటిలో నివసించే చేపలు, నత్తలు, గుల్లలు అనేక మిలియన్ల ప్రజానీకానికి ప్రతి సంవత్సరం ఆహారంగా ఉపయోగపడుతున్నాయి. మత్స్యకారులు టన్నులకొద్దీ చేపలను పడుతున్నారు. ఈ కోరల్సను నీటిలోకి వెళ్లి చూసి ఎంతో మంది సందర్శకులు ఆనందం పొందుతుంటారు. ఇవి పెద్ద పెద్ద అలలు, బలమైన విద్యుత్, సముద్రపు ఒడ్డున మట్టి కొట్టుకుపోకుండా నిలకడగా సముద్ర తీరాన్ని ఈ దీవులను రక్షణ కవచంలాగా కాపాడుతుంది. పైగా క్యాన్సర్ వ్యాధి నివారణకు కావాల్సిన మందు తయారీకి ఉపయోగపడుతున్నాయి.

తెగలు-విశేషాలు

గ్రేట్ అండమానీల్లో మొత్తం పది తెగలవారుండేవారు. వాటిలో ఎక్కువ భాగం అంతరించిపోగా ఇప్పుడు 3 తెగలకు మాత్రమే పరిమితమయ్యారు. వారు జెరు, బో, కోరలు. వారు జెరు భాష మాట్లాడతారు. చేపలు, పీతలు, దుంపలు, తింటారు. శరీరాన్ని రకరకాలుగా అలంకరించుకుంటారు. అందుకు ఆకులు, సముద్రపు ఒడ్డున దొరికే షెల్స్, తెలుపు, ఎరుపు మట్టిని ఉపయోగిస్తారు. వీరికి మంత్రశక్తుల మీద నమ్మకమెక్కువ. ఇప్పుడిప్పుడే నాగరికత నేర్చుకుంటున్నారు.

అండమానీ జాతి చాలా చిన్నది. ఇది నాగరికత నేర్చుకున్నాక అంతిమ దశకు చేరుకోవడం శోచనీయం. కొత్త జీవన విధానాన్ని వారిమీద రుద్దడం వల్ల తమ స్వంత జీవన శక్తిని కోల్పోతున్నారు. వీరు స్ట్రైట్ అండమాన్ దీవిలో నివసిస్తుంటారు. జాతిలో కొంత నాగరికత వున్నట్టుగా కనిపిస్తుంది. ఆ తెగలో అందరికీ మద్యం సేవించే అలవాటుంది. ఈ తాగుడువల్ల జబ్బులు వస్తున్నాయి. దీనివల్ల సంతానాభివృద్ధి రేటు కూడా తగ్గుతోంది. మరణాల రేట్లు పెరిగి జననాలు తగ్గడంతో వారి జనాభా తగ్గిపోతోంది. అయితే వీరిలో ఉద్యోగాలు చేసే వారూ లేకపోలేదు. 1971 నాటికి గ్రేట్ అండమానీలు కేవలం 19 మంది మాత్రమే మిగిలారు. వారికి పునరావాసం కల్పించాక కాస్త ఆ జాతి నిలదొక్కుకుంది.

జారవాలంటే మిగతా జాతుల వారికి భయం. వీరికి బయట నివసించేవారు కంటబడితే విషపూరితమైన బాణాలతో చంపడానికి ప్రయత్నించేవారని చెప్పుకుంటారు. వీరు భయంకరమైన దట్టమైన అడవుల్లో అండమాన్ దీవులకు పశ్చిమ సముద్ర తీరాన జీవిస్తుంటారు. వీరు స్వతహాగా క్రూరంగాను, అనాగరిక స్వభావం కలవారుగాను వుంటారు. ఇతర జాతుల వారంటే వీరికి ఏహ్యభావం. అందువల్ల వారితో కలవరు. వీరు బట్టలు వేసుకోరు. గుంపులు గుంపులుగా జీవిస్తారు. వీరు నివసించిన స్థలం గుల్లలతో నిండి వుండడం చూస్తాం. వీరు గుల్లల్లోని మాంసం తింటారు. వీరిలో ఆసక్తిని కలిగించే అంశమేమంటే పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యతనిస్తారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుతారు. పిల్లలు చీమిడిముక్కులతో కనిపించరు. వారు తినే ఆహార పదార్థాలను వేపడం, ఉడకబెట్టడం చేస్తారు. ఇది కూడా అంతమయ్యే జాతుల జాబితాలో వుంది. వీరి భాష ఏంటో మనకుతెలియదు. వేటాడడం, అటవీ సంపదను పోగుచేయడం, చేపలు పట్టడం, బాణాలు, చిన్న చిన్న పడవలు ఉపయోగించడం వారి వృత్తి.

ఓంగీలు దట్టమైన అడవుల్లో నివసిస్తారు. ఆంత్రోపాలజిస్టుల ప్రకారం వీరు 20 వేల సంవత్సరాల క్రితం ఎలా జీవించేవారో ఇప్పుడూ అలాగే జీవిస్తున్నారు. ప్రకృతిలో ఏది దొరికితే అదే వారి ఆహారం. వాస్తవానికి వీరు దిగంబరంగా వుంటారు. నడుము చుట్టూ చిన్న గుడ్డపీలికను చుట్టుకుంటారు. అడవిపంది, చేపలు, చిలగడ దుంపలు, తేనె వీరి ముఖ్య ఆహారం. గుడ్డగూబ ఆకారంలోని రాటల మీద నిర్మించిన గుడిసెల్లో వారు నిద్రపోతారు. వారు వున్న చోట గుడిసె నిర్మించుకొని ఆహారం కోసం దీవి అంతా తిరుగుతూ వుంటారు. వీరికి వ్యవసాయం తెలియదు. పొగ, మద్యం తాగడం వారికి అలవాటైంది. 50-60 సంవత్సరాల క్రితం వరకు కూడా వారు ఉడకబెట్టిన ఆహారం తినేవారు కాదు. వల ద్వారా చేపలు పట్టవచ్చున్న విషయం కూడా వారికి తెలియదు. కేవలం బాణాలతోనే చేపలు పట్టేవారు. అతి పురాతన పద్ధతుల్లో జుట్టును కత్తిరిస్తారు. సముద్రం ఒడ్డున దొరికే నత్తగుల్లల శంఖాలను పదునైనవిగా చేసి తల నుదుట భాగాన్ని నున్నగా గీకి రంగులు పూసుకోవడం వీరికి సరదా. వీరు గజ ఈతగాళ్లు. తాబేళ్లను పట్టడంలో వీరికి వీరే సాటి. ప్రస్తుతం ఈ జాతి అంతరించే దశలో వుంది.

షాంపెన్‌లు క్రూర జంతువులను మచ్చిక చేసుకుంటారు. నిజానికి వీరి గురించి ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. అడవిలో దొరికే పనస వారి ముఖ్యమైన ఆహారం. పెద్ద పెద్ద బల్లుల్ని చంపి తింటారు. లేదా అందులోని కొంత భాగాన్ని వైద్యం కోసం వాడతారు. లేదా మంత్రతంత్రాల కోసం వాడతారు. వీరు కూడా కనుమరుగౌతున్నారు. వీరు చక్కగా వుంటారు. వీరికి సిగ్గు ఎక్కువ. బయటివారితో మాట్లాడడం వారికి ఇష్టముండదు. పందిరిమీద నివాసం ఏర్పరుచుకొని అడవి పందులను, చేపలను వేటాడతారు.

సెంటినెలీల జనాభా ఎంతనేది సరిగా తెలీదు. కానీ 200 వరకు వుండొచ్చు. ఇప్పటికీ ఎవరికీ కన్పించకుండా జీవిస్తున్న జాతి. వీరు వేసే బాణాలు రెండున్నర మీటర్ల పొడవుంటాయి. బల్లేలు కూడా వాడతారు. ఇతరుల పట్ల ద్వేషభావంతో పూర్తిగా బాహ్య ప్రపంచానికి దూరంగా వుంటున్నారు. ఏకాంత జీవనం కనుక వారికి ఆరోగ్యపరమైన సౌకర్యాలు కూడా అందించలేకపోతున్నారు.

నికోబరీలకు వ్యవసాయం తెలుసు. గుంపులుగా సముద్రయానం చేస్తారు. 98 శాతం నికోబరీలు ప్రొటెస్టెంట్ మతానికి చెందినవారు. అన్ని రకాల క్రిస్టియన్ మత పండుగలు జరుపుతారు. దూలాల ఆధారంగా గుడిసెలు వేసుకొని నివసిస్తారు. కొబ్బరి మీద ఎక్కువగా ఆధారపడతారు.

★

నికోబార్‌లోని ఇల్లు


నికోబార్‌లో ప్రజల జీవనం




వేటలో సెంటినెలీలు...


పగడాల దీవులు

అట్టమీది కథ

ట్విట్టర్..ట్విట్టర్..మళ్లీ ట్విట్టరే.. అది క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కావచ్చు. మన టాలీవుడ్ స్టార్ మహేష్ బాబు కావచ్చు.. .. విదేశాంగ శాఖ మాజీ మంత్రి శశిథరూర్ కావచ్చు. ట్విట్టర్‌ను ఆస్వాదించని ప్రముఖులు లేరంటే అతిశయోక్తి కాదు. మరీ అతిశయోక్తి కాదనుకుంటే ప్రపంచానికి ఇప్పుడు ట్విట్టర్ జ్వరం పట్టుకుంది. 'ఏం జరుగుతోంది' అన్న చిరు నినాదమే ట్విట్టర్‌కు ఆయువు. ఇంతకీ ఏంటిది? ఎందుకింత ఆసక్తి? ఈ కథాకమామీషుపై సంక్షిప్త సమగ్ర రూపమే ఈ వారం అట్టమీది కథ.

ట్వీ అంటే ట్విట్టర్

-బి అమరనారాయణ

ట్విట్టర్ గురించి టూకీగా చెప్పుకోవాలంటే..'ఇప్పుడు మీరేం చేస్తున్నారుణ?' అన్న చిన్న ప్రశ్న..అంతే సంక్షిప్తంగా 140 అక్షరాలలో సమాధానం..మిత్రులతో అనుసంధానం. అంతే! కానీ ఇది రోజురోజుకూ సృష్టిస్తున్న పెను సంచలనాలు మాత్రం చిన్నవి కాదు. నెలానెలా ఇందులో ప్రవేశిస్తున్న ఖాతాదారుల సంఖ్య లక్షల్లో పెరిగిపోతోంది. ఈ ట్విట్టర్ వల్ల మంచీ చెడూ రెండూ జరిగాయి. దీనివల్ల పదవులు పోగొట్టుకున్నవారున్నారు. కుంభకోణాలు వెలుగుచూశాయి. హైతీ తుఫానుకు సాయం అందింది. ఓ యువకుడు ఏకంగా ప్రపంచాన్నే పూర్తి ఉచితంగా చుట్టివచ్చాడు..అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి నాసా శాస్త్రవేత్తలు సందేశాలు పంపుతున్నారు..ఇలా ఈ సంచలనాల జాబితా సాగిపోతోంది. నిజానికి ఇది ఓ సామాజిక వెబ్‌సైట్. మనం మనకు తెలిసినవారితోనూ, నచ్చితే కొత్తవారితోనూ మనకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు పంచుకునేందుకు వీలు కల్పించే వెబ్‌సైట్లను సామాజిక వెబ్‌సైట్లుగా వ్యవహరిస్తారు. ప్రారంభంలో ఫేస్‌బుక్, యువ్‌ట్యూబ్, బ్లాగర్, ఆర్క్యుట్..వంటి సామాజిక వెబ్‌సైట్లు బాగా ప్రాచుర్యం పొందాయి. వీటన్నింటిని అధిగమిస్తూ ఇప్పుడు ట్విట్టర్ హవా కొనసాగిస్తోంది.

జీవం పోసుకుంది ఇలా..

అమెరికా సాఫ్ట్‌వేర్ నిపుణుడు జాక్ డోర్సీ ట్విట్టర్ రూపకర్త. కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో ప్రధానకేంద్రంగా పనిచేస్తున్న ట్విట్టర్ ఐఎన్‌సి సంస్థకు ప్రస్తుతం ఆయనే ఛైర్మన్. వ్యవస్థాపక సహచరులైన ఎవాన్ విలియమ్స్ ఈ కంపెనీకి సిఇఒగానూ, బిజ్‌స్టోన్ క్రియేటివ్ డైరెక్టర్‌గాను జాక్‌కు సహకరిస్తున్నారు. జాక్ పనిచేసిన ఒడియో కంపెనీ బోర్డు సమావేశంలో ఒకరోజంతా జరిగిన మేథోమథన సదస్సులో ట్విట్టర్ జీవం పోసుకుంది. అప్పటివరకు సెల్‌ఫోన్లలో వ్యక్తిగతంగా వినియోగిస్తున్న ఎస్ఎంఎస్ (సంక్షిప్త సందేశ సేవ)ను సమూహంగా పరస్పరం పంచుకునేందుకు వీలు కల్పించాలన్న ఆలోచనను జాక్ ఈ సమావేశంలో ప్రస్తావించారు. ఈ విషయాన్ని వివరిస్తూ నాడు ఆయన రాసిన ముసాయిదా పత్రం(బ్లూప్రింట్)లో చిరుభాగాన్ని పక్కన చిత్రంలో చూడొచ్చు. ఆ ఆలోచనకు అంతర్జాల రూపమే ట్విట్టర్. ప్రాజెక్టు ప్రారంభంలో ట్విట్టర్ కోడ్‌ను ఫ్లిక్కర్ అనే ఫొటో షేరింగ్ వెబ్‌సైట్ స్ఫూర్తితో టిడబ్ల్యుటిటిఆర్‌గా వాడారు. అమెరికా సంక్షిప్త సందేశానికి ఐదు అక్షరాల షార్ట్‌కట్ రూపం (యుఎస్ఎస్ఎంఎస్) మాదిరి అందరికీ చేరువగా ఉండాలన్న తలంపుతో తొలుత ట్విట్టర్‌కు '10958'ను షార్ట్‌కోడ్‌గా వాడారు. దీన్ని మరింత సులభతరం చేస్తూ '40404'ను కోడ్‌గా వినియోగించారు. అయితే తుదిరూపం ట్విట్టర్ (twitter) గా ప్రస్తుత కోడ్‌నే ఉపయోగించారు. ప్రాజెక్టులో భాగంగా 2006 మార్చి 21న పసిఫిక్ ప్రామాణిక కాలం ప్రకారం ఉదయం 9.50 గంటలకు ట్విట్టర్‌లో జాక్ తన తొలి సందేశాన్ని ఇలా రాశారు. 'ఇప్పుడే నా ట్విట్టర్‌ను రూపొందించా'. తొలుత దీనిని ఒడియో సిబ్బంది సమాచార మార్పిడి కోసం వినియోగించారు. 2006 జులై 15న పూర్తిస్థాయిలో ప్రపంచానికి పరిచయం చేశారు. జాక్ డోర్సీ తన సహచరులు బిజ్‌స్టోన్, ఎవాన్ విలియమ్స్‌తో కలిసి ఒడియో.కామ్, ట్విట్టర్.కామ్ సహా ఒడియో సంస్థ మొత్తం ఆస్తులను మదుపుదార్ల నుంచి స్వాధీనం చేసుకుని సంయుక్తంగా ఒబివియస్ కార్పొరేషన్‌ను నెలకొల్పారు. అనతికాలంలోనే ట్విట్టర్‌కు విశేష ప్రాచుర్యం లభించడంతో 2007 ఏప్రిల్ నెలలో సొంత కంపెనీగా అవతరించింది.

ట్విట్టర్ అంటే పక్షుల కిలకిలారావాలు

జాక్ మాటల్లో ట్విట్టర్ అంటే ఆనంద సమయాల్లో పక్షులు చేసే కిలకిలారావాలు. కిచకిచలు. మనిషి కూడా అప్రధానమైన సమాచారాన్ని (ఉదా: 'ఇప్పుడే మా గారాలపట్టి ఓ జోక్ చెప్పింది..మమ్మల్ని కడుపుబ్బ నవ్వించింది' ఇలాంటి చాలా చిన్న విషయాలు) సంక్షిప్తంగా చెప్పుకునే వీలు కల్పించడమే జాక్ ట్విట్టర్‌కు ఇచ్చిన నిర్వచనం. అయితే అది ఆయన ఊహించనంత వేగంగా అన్ని రంగాల్లోకి విస్తరించింది. అప్రధాన విషయాలకు చోటు కల్పించాలన్న ఆయన యోచనా పరిధిని

ట్విట్టర్ ఎప్పుడో దాటిపోయింది. ఇప్పుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి నాసా శాస్త్రవేత్తలు వారి ముచ్చట్లు చెబుతున్నారు.

దశ తిరిగిందిలా..

అమెరికాలోని టెక్సాస్‌లో ఉన్న సినీ,కళాసాంస్కృతిక వేదిక 'సౌత్ బై సౌత్‌వెస్ట్' నిర్వహించిన ఓ సినీ ఉత్సవం సందర్భంగా ట్విట్టర్ దశ తిరిగింది. అప్పటివరకు రోజుకు 20 వేలు మాత్రమే ట్వీట్స్ వస్తున్న దశ నుంచి ఉత్సవం జరిగినన్ని రోజులు రోజుకు 60 వేలకు పైబడి ట్వీట్స్ రాశారు. ఈ ఉత్సవం సర్వత్రా ట్విట్టర్ నినాదం మార్మోగింది. ఏ ఇద్దరు కలిసినా మొదటి ప్రస్తావన ట్విట్టర్‌పైకి మళ్లింది. దీంతో బ్లాగర్లు సైతం 'మేం ఓడిపోయాం. ట్విట్టర్ గెలిచింది' అని కొనియాడుతూ ట్వీట్స్ రాశారు. సుదీర్ఘంగా ఉండే బ్లాగులకంటే 140 పదాలతో సంక్షిప్తంగా సూటిగా చెప్పే ట్విట్టర్ నయమని కీర్తించినవారు కోకొల్లలు. దీంతో ఉత్సవ నిర్వాహకులు సైతం ట్విట్టర్‌కు ఉత్తమ వెబ్ అవార్డును ప్రకటించారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా మొదలుకొని పోప్, దలైలామా వంటి మతగురువులతో పాటు సినీతారలు, సామాన్య ప్రజానీకం వరకు ట్విట్టర్ మూలమూలలకు చేరిపోయింది. ప్రస్తుతం ట్విట్టర్‌లో ప్రతి సెకనుకూ కనీసం ముగ్గురు నుంచి ఐదుగురు చొప్పున కొత్తగా ఖాతా తెరుస్తున్నారు.

ట్విట్టరే సూపర్ "స్టార్"

మనకు సినీ సూపర్‌స్టార్లుంటే..ఆ తారలు ట్విట్టర్‌నే తమ సూపర్‌స్టార్‌గా అభిమానిస్తున్నారు. ట్విట్టర్‌లో ఖాతా తెరుస్తున్న సినీతారల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడమే దీనికి నిదర్శనం. ఒక్క సినీ తారలేకాదు..రాజకీయ నాయకులు, క్రీడాకారులు, మోడళ్లు ట్విట్టర్‌కు జై కొడుతున్నారు. అమెరికాలాంటి దేశాల్లో ప్రభుత్వ శాఖలు సైతం ట్విట్టర్ బాట పట్టాయి. ఈ కోవలో మన ప్రభుత్వ శాఖలు కూడా ఇప్పుడిప్పుడే అడుగులేస్తున్నాయి. విదేశాంగశాఖ, పోస్టల్ శాఖ ఇప్పటికే ట్విట్టర్‌లో ఖాతాలు తెరిచేశాయి కూడా. గతంలో సినీతారల విషయాలు తెలియాలంటే ఏ సినీ పత్రికనో తిరగేయాల్సివచ్చేది. అందులో ఏ వార్త నిజమో, ఏది అబద్ధమో కూడా తెలియనిస్థితి. అందుకే తారలకు సంబంధించి సినీ పత్రికల్లో వచ్చేవాటికి గాసిప్స్ అన్న ముద్ర పడింది. ఇప్పుడా బెంగలేదు. ఇవి గాసిప్స్ అస్సలే కావు. తారలు తమకు సంబంధించిన విషయాలన్నింటినీ తామే స్వయంగా ట్విట్టర్‌లో రాసేస్తున్నారు. తాను, తమ కుటుంబసభ్యులు ఏం చేస్తున్నారో.. సంక్షిప్తంగా వివరిస్తున్నారు. అరుదైన ఫొటోలకు లింకులు ఇస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ట్విట్టర్ టేస్ట్ చూసిన ప్రముఖులు దాని మోజులో నుంచి బయటపడలేకపోతున్నారు. ఇందుకు మన మంత్రి శశిథరూర్ చక్కని ఉదాహరణ. విదేశాంగ సహాయ మంత్రిగా ఉన్నప్పుడు తన ప్రియురాలు సునందాకు రాసిన ట్వీట్‌లో ఆయన పేర్కొన్న 'స్వీట్ గిఫ్ట్' తన పదవినే కోల్పోయేలా చేసింది. అయినా ఆయన మాత్రం ట్వీటింగ్‌ను కొనసాగిస్తుండటం విశేషం. 'స్వీట్ గిఫ్ట్' లోగుట్టును మీడియా బట్టబయలు చేయడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పెద్ద కుంభకోణం వెలుగుచూసింది. దీంతో దాని ఛైర్మన్‌గా ఉన్న లలిత్ మోడీ కూడా పదవీచ్యుతుడయ్యారు. ఆయన కూడా ట్విట్టర్ ప్రియుడే. సినీ తారల విషయానికొస్తే బాలీవుడ్ ప్రముఖ నటుడు అమితాబ్‌బచన్, ఆయన తనయుడు అభిషేక్ బచన్ తమ కుటుంబ విశేషాలు ఎప్పటికప్పుడు అభిమానులతో పంచుకుంటున్నారు. వీరితో పాటు షారుఖ్ ఖాన్, అమీర్‌ఖాన్, కరణ్‌జోహార్ కూడా ట్విట్స్ ప్రియులే. మన తెలుగువారు సైతం ఇప్పుడిప్పుడే వేగం పెంచుతున్నారు. లక్షకు పైగా ఫాలోయర్స్‌తో మహేష్‌బాబు ఖలేజా చాటుతుండటగా సిద్దార్థ, జూనియర్ ఎన్టీఆర్ ఆయనకు పోటీగా దూసుకొస్తున్నారు. వీరితో పాటు అక్కినేని నాగార్జున, రామ్‌చరణ్‌తేజ, దగ్గుబాటి రానా, సుమంత్, నితిన్, మంచు మనోజ్, వరుణ్‌సందేశ్, అక్కినేని అఖిల్ కూడా ట్విట్టర్ స్టార్లే. కథానాయికలు సైతం తమ సత్తా చాటుతున్నారు. శిల్పాశెట్టి, ప్రీతిజింటా, మల్లికాశరావత్, త్రిష, ఆసిన్, జెనీలియా, కలర్స్ స్వాతి, లక్ష్మీ మంచు..ఇలా తారాలోకమంతా ట్విట్టర్ ప్రపంచంలో మెరుపులు మెరిపిస్తున్నారు. ట్విట్టర్లో ఇన్నింగ్స్ మొదలెట్టిన క్రీడాకారుల జాబితా కూడా చాలా పెద్దగా ఉందండయో. లిటిల్‌మాస్టర్ సచిన్‌టెండూల్కర్ కూడా ట్విట్టర్ ఖాతా తెరిచి లక్షలాది ఫాలోయర్స్‌తో క్రికెట్ గ్రౌండ్‌లో మాదిరి ట్విట్టర్ వేదికపైనా రికార్డుల మోత మోగిస్తున్నారు. ఇక మీడియా ప్రముఖులు కూడా ట్విట్టర్‌ను ప్రత్యేక మాధ్యమంగా వినియోగిస్తున్నారు. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "ది హిందూ" సంపాదకులు ఎన్ రామ్, ఎన్‌డిటివి న్యూస్ ఎడిటర్ బర్కాదత్, సిఎన్ఎన్ ఐబిఎన్ రాజ్‌దీప్ సర్దేశాయ్ వంటి పలువురు పాత్రికేయులు ట్విట్టర్‌లో తమ అభిప్రాయాలను రిపోర్ట్ చేస్తున్నారు. వీరితో పాటు కింగ్‌ఫిషర్ విజయ్‌మాల్యా వంటి వ్యాపారదిగ్గజాలు సైతం ట్వీటింగ్ చేస్తూ విహరిస్తున్నారు. దాదాపు అన్ని కార్పొరేట్ సంస్థలూ, స్వచ్ఛంద సంస్థలూ తమ కంపెనీ విషయాలను ఎప్పటికప్పుడు ట్వీట్స్ ద్వారా అప్‌డేట్ చేస్తూ వినియోగదారులకు



కొన్ని ప్రముఖ ట్విట్టర్ ఐడిలు

ప్రజాశక్తి దినపత్రిక - prajasakti
రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ - RedCross
బరాక్ ఒబామా - BarackObama
పోప్ బెనెడిక్ట్ - RedCross
సచిన్ టెండూల్కర్ - sachin_rt
జహీర్‌ఖాన్ - ImZaheer
యువరాజ్ సింగ్ - yuvsingh09
అమితాబ్‌బచ్చన్ SrBachchan
రాంగోపాల్ వర్మ - RGVzoomin
ఎన్ రామ్ (ది హిందూ) - nramind
అరవింద్ అడిగా (ప్రముఖ రచయిత) - aravindadiga
బర్కాదత్ (ఎన్‌డిటివి) - BDUTT
రాజ్‌దీప్ (సిఎన్ఎన్-ఐబిఎన్) sardesairajdeep
శశిథరూర్ - ShashiTharoor
లలిత్‌మోడీ - LalitKModi
జూనియర్ ఎన్టీఆర్- tarak9999
లక్ష్మీమంచు- LakshmiManchu
సిద్ధార్థ - Actor_Siddharth

తరచూ వాడే పదాలు

ట్వీట్: మీరు ట్విట్టర్ పోస్టు చేసే సమాచారాన్ని ట్వీట్ అంటారు. అయితే దీనిని కొందరు ట్విట్స్ అని కూడా వ్యవహరిస్తారు. అధికారికంగా మాత్రం ట్వీట్ అనే అనాలి.

@ : ఈ చిహ్నాన్ని మనం ప్రత్యేకించి పలానా ట్విట్టర్ యూజర్‌ను రెఫర్ చేస్తూ రాసే ట్వీట్‌కు ముందు చేర్చాలి. అప్పుడు అది నేరుగా సదరు యూజర్ హోంపేజ్‌లోకి వెళ్తుంది.

రీ ట్వీట్ (ఆర్‌టి) : ఏవరైనా యూజర్ ట్వీట్‌ని మీ ఫాలోయర్స్ అందరితోనూ షేర్ చేసుకుంటే దానిని రీ ట్వీట్‌గా వ్యవహరిస్తారు.

రిప్లయ్ : ప్రత్యేకించి ఒక వినియోగదారుని ట్వీట్‌కు మీరు సమాధానమివ్వాలనుకుంటే దానిని ట్విట్టర్ పరిభాషలో రిప్లయ్‌గా పిలుస్తారు.

డైరెక్ట్ మెసేజ్ (డిఎం): మనం ఫలానా యూజర్‌కు ప్రత్యేకించి రాసే రిప్లయ్ అందరూ చూసేందుకు అందుబాటులో ఉంటుంది. కానీ డైరెక్ట్ మెసేజ్ కచ్చితంగా ప్రత్యేకించిన యూజర్‌కే చేరుతుంది. అయితే ఈ సదుపాయం మీ ఖాతాలోనే మిత్రులకు ఇచ్చే రిప్లయ్‌కి మాత్రమే అనుమతిస్తారు.

ట్విపుల్ : అంటే ట్విట్టర్ ఖాతా ఉన్న పీపుల్ అన్నమాట. ట్విట్టర్ వినియోగదార్లును ఇలా వ్యవహరిస్తారు. బ్లాగును వినియోగించే వారిని బ్లాగర్లు అన్నట్లుగా ట్విట్టర్ వాడేవారిని ట్విపుల్ అంటారు.

చేరువవుతున్నాయి.

ప్రమాదాల నుంచి ప్రపంచయాత్రల వరకు

ప్రకృతి ప్రకోపించి భూకంపంలాంటి పెను ఉపద్రవాలు సంభవించినప్పుడు బాధితులకు సాయమందించడంలోనూ ట్విట్టర్‌ను ఓ వనరుగా వినియోగిస్తున్నారు. కరేబియన్ దీవుల్లోని హైతీలో తీవ్ర భూకంపం సంభవించినప్పుడు ట్విట్టర్ ద్వారానే ఎప్పటికప్పుడు అప్‌డేట్ ట్వీట్స్ రాస్తూ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రెడ్‌క్రాస్ తమ సహాయకులను సమీకృతం చేసింది. ఆసియాలోని పలు దేశాల్లో ఇటీవల వరదలు ముంచెత్తిన సందర్భంలోనూ సమాచారాన్ని ట్విట్టర్ ద్వారానే చాలామంది ఎప్పటికప్పుడు చేరవేశారు. అంతేకాదు హిందూ పత్రికాసంపాదకులు ఎన్ రామ్ అయితే దక్షిణాఫ్రికాలోని జోహాన్స్‌బర్గ్‌లో జరిగిన ఫీఫా వరల్డ్‌కప్ (సాకర్) ఫైనల్ మ్యాచ్ మొదలైనప్పటి నుంచి ముగిసేవరకు ట్విట్టర్‌లో అప్‌డేట్ చేసి అలరించారు. బ్రిటన్‌కు చెందిన పాల్ స్మిత్ అనే ఫ్రీలాన్స్ జర్నలిస్టు ట్విట్టర్‌ను వినియోగించుకొని ఏకంగా ప్రపంచయాత్రే చేశారు. అదీ ఉచితంగా. ఇందుకోసం అతను 80 లక్షల మంది ట్విట్టర్ ఖాతాదారులతో సంప్రదింపులు జరిపారంటే నమ్మశక్యంగాని వాస్తవం.

మీరూ మొదలెట్టండిలా..!

ట్విట్టర్‌లో మీరు హల్‌చల్ చేయొచ్చు. మీ మిత్రులతోనూ, నచ్చిన వారితోనూ, మీరు అభిమానించే ప్రముఖులతో సైతం టచ్‌లో ఉంటూ సరదా..సరదాగా చిన్నచిన్న సంతోషాలను పంచుకోవచ్చు. ఇంకా డైరీ(దినచర్య)లా కూడా దీనిని వినియోగించుకోవచ్చు. మీ రోజువారీ జీవితంలోని ప్రతి ఘట్టాన్ని ట్వీట్స్‌గా నిక్షిప్తం చేయొచ్చు. ఇందుకోసం మీకు ఇంటర్నెట్ వాడకంపై కొద్దిపాటి పరిజ్ఞానముంటే చాలు. మీరు ట్వీట్స్ రాసేయొచ్చు.

★మొదట బ్రౌజర్ ఓపెన్ చేసి అడ్రస్ బార్‌లో www.twitter.com అని టైప్ చేయండి.

★ఇప్పుడు సైన్‌అప్ అన్న ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

★Join the Conversation అనే పేజ్‌లో మీ పూర్తిపేరు, యూజర్‌నేమ్ (దీనినే మీరు ట్విట్టర్ సైన్‌ఇన్‌గా వినియోగించుకోవాల్సి వుంటుంది), పాస్‌వర్డ్, ఇ-మెయిల్ వివరాలు ఇవ్వాలి. అక్కడున్న షరతులను అంగీకరిస్తూ క్రియేట్ మై అకౌంట్ అన్న బటన్‌పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత్ వచ్చే కోడ్‌ను అక్కడే ఉన్న ఖాళీ బాక్స్‌లో ఎంటర్ చేయాలి. అంతే మీ అకౌంట్ క్రియేట్ అయిపోయింది.

★ఇప్పుడు మీకు Find sources that interest you అన్న పేజి కనిపిస్తుంది. ఇక్కడ మూడు మీటలు కనిపిస్తాయి. అందులో మీ అభిరుచికి తగ్గట్టుగా ఎంచుకోవచ్చు. లేదా తర్వాతి దశలో మీ స్నేహితులను మీ ఇ-మెయిల్స్‌లోని కాంటాక్ట్స్ ద్వారా సెర్చ్ చేయొచ్చు. లేదా సెర్చ్‌లోకి వెళ్లి మీకు కావాల్సినవారిని వెతికి పట్టుకోవచ్చు.

★ఇక ట్విట్టర్.కామ్ ఓపెన్ చేయండి. సైన్‌ఇన్ (లాగిన్) అవ్వండి. అప్పుడు What's happening? అని ఓ బాక్స్ కనిపిస్తుంది. అక్కడ ఆ సందర్భంలో మీరేం చేస్తున్నారో టైప్ చేయడమే. అయితే బాస్! ఇది కచ్చితంగా 140 అక్షరాలను మించకూడదన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఈ బాక్స్‌లో మీరు రాసే సమాచారాన్నే 'ట్వీట్' అంటారు. మీ ట్వీట్స్‌ను మీ మిత్రులు తప్ప మరెవ్వరూ చూడకూడదనుకుంటే ఆ మేరకు మీ అకౌంట్‌లో సెట్టింగులు సవరించుకోవాలి.



★ ట్విట్టర్‌ను ఇంటర్నెట్ సదుపాయం ఉండే సెల్‌ఫోన్ ద్వారా కూడా వినియోగించుకోవచ్చు. సినీతారలు వంటి రోజువారీ బిజీ షెడ్యూల్ వుండేవారు వారి బ్లాక్‌బెర్రీ మొబైల్స్ నుంచే ఎక్కువగా ట్వీట్ చేస్తుంటారు. మీ మెయిల్ నుంచీ నేరుగా ట్వీట్స్ రాసే సదుపాయం ఉంది. ట్విట్టర్.కామ్‌లో అడుగెడితే అన్ని వివరాలు మీకు సులభంగా అర్థమవుతాయి. ఇందుకోసం ట్విట్టర్‌లోని మీ స్నేహితుల సాయం తీసుకోవచ్చు.

ట్విట్టర్ టిప్స్..

ట్విట్టర్‌తో సమాచారాన్ని వేగంగా పంచుకునే వెసులుబాటు ఎంత ఎక్కువగా ఉందో... తగిన జాగ్రత్తలు పాటించకపోతే అంతే మోతాదులో ఇబ్బందులూ ఉన్నాయి. అందుకే మీ ఖాతా పాస్‌వర్డ్‌ను ఇతరులు ఊహించడానికి వీలు లేనివిధంగా ఎంచుకోండి. ట్విట్టర్ సైతం సులభంగా ఉండే దాదాపు 370 పదాలను పాస్‌వర్డ్ కోసం వాడకుండా నిషేధించింది. '123456' వంటి సీరియల్ నంబర్లు, ఫెర్రారి, ఫుట్‌బాల్, చెల్సియా, పాస్‌వర్డ్ వంటి పదాలు నిషేధిత జాబితాలో ఉన్నాయి. మీకు వచ్చే ట్వీట్స్‌లో అక్రమ లింకులుంటాయి. ఏ మాత్రం సందేహమున్నా ఆ లింకులను ఓపెన్ చేయొద్దు. అవి అశ్లీల వెబ్‌సైట్లకు దారితీసే వీలుంది. ట్విట్టర్‌లో లాగిన్ అయ్యేముందు కూడా అది ట్విట్టర్ వెబ్‌సైట్ అన్న విషయాన్ని మొదట ధృఢపర్చుకోవాలి. ట్విట్టర్‌లో రాసే ట్వీట్లకు ఫోటోలు, వీడియోలు, లేదా వెబ్‌సైట్ లింకులను కూడా జతపర్చవచ్చు. ఇందుకోసం ట్విట్టర్ ద్వారా మరింత ఉపయుక్తమైన సమాచారం [illegible]. సో..హ్యాపీ ట్వీటింగ్. ■

కొత్త పుస్తకాలు

'దిటవు గుండెలు'కు లాల్‌సలామ్

దిటవు గుండెలు
ద్మీత్రియ్ మెద్వేదెవ్
అనువాదం : ఉప్పల లక్ష్మణరావు
పేజీలు : 266, వెల : 75
ప్రతులకు : ప్రజాశక్తి బుక్ హౌస్
1-1-187/1/2
చిక్కడపల్లి, హైదరాబాద్.

రెండవ ప్రపంచయుద్ధం! ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన దుర్భలకాలం. సోవియట్ యూనియన్‌ను ఆక్రమించిన నాజీసైన్యాలను గెరిల్లా దళాలు పారద్రోలిన వైనం. ఇలాంటి ఉద్విగ్నత రేకెత్తించే నేపథ్యంతో కూడిన నవలంటే ఎవరికైనా ఆసక్తి కలగకుండా వుంటుందా? అందులోనూ అది కల్పితం కాదు. తాము చేపట్టిన పోరాట తీరుతెన్నులను ఎర్రసైన్యంలోని గెరిల్లా దళ నాయకుడు ద్మీత్రియ్ మెద్వేదెవ్ తానే స్వయంగా కళ్లకు కట్టినట్లుగా వర్ణిస్తే... ఆ వాస్తవ వీరగాథ పాఠకులను చదివించకుండా వుంటుందా?! ఒక ఉత్తేజం, ఆవేశం, గగుర్పాటు, ఉద్వేగం... ఇలా ఎన్నో అనుభూతుల కలగలుపుగా మిగిలిపోయిన అనుభవం ఈ నవల పూర్తిచేసిన తరువాత పాఠకులకు దక్కే మహద్భాగ్యం. దీన్ని మన చేతుల్లోకి చేర్చిన ఉప్పల లక్ష్మణరావుగారి రచనాపాటవం అద్భుతం.

సాధారణంగా ఏం చదివినా ఆయా దృశ్యాలను కళ్లముందు ఊహించుకుంటాం. మనకున్న పరిధిలో భావుకతను జోడించి ఆయా సన్నివేశాల్లో మమేకమవుతాం. అది మనలో చదవాలన్న ఆకాంక్షను పెంచుతుంది. పఠనాశక్తివైపు మనసు లాగడంలోని పరమార్థం ఇదే! ఈ నవల చదువుతుంటే ఆ సదవకాశం మరింత సద్వినియోగమైందనిపించింది. మన ఊహాశక్తి మరింత పదునెక్కినట్లైంది. ఆయా సంఘటనలను కనులముందు ఆవిష్కరించుకోవడంతో మనమూ అక్కడే వున్నామేమోననే అలౌకిక అనుభూతి, ఆ పోరాటోద్యమంలో మనమూ భాగస్వాములమేమోననే అనుమానం కలిగిందంటే అది ఈ నవల గొప్పదనం తప్ప మరోటికాదు.

ఈ పుస్తకం చదివి పక్కన పెట్టినంత సులువు కాదు ఈ అనుభవాలు. తమ ప్రాణాలు తృణప్రాయంగా భావించి ఎందరో గెరిల్లాలు చేసిన క్రతువు. మంచులో, నరాలు గడ్డగట్టే చలిలో, ఆకలిదప్పికలనోర్చి అడుగు ముందుకేసిన దేశభక్తుల కర్తవ్యదీక్ష. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడ్డ గెరిల్లాల అంకితభావం. మరో ఆలోచన లేకుండా కార్యరంగంలో దూకిన వారి సమరోత్సాహం. తాము నమ్మిన పంథాలో కష్టకాలంలోనూ వెనుకడుగు వేయని ధీరుల మనోనిబ్బరం. సమరోత్సాహంతో సాగిన గెరిల్లాల తెగువ అనన్య సామాన్యం. సహచరులను కోల్పోయిన కన్నీళ్లు, కార్యదీక్షలో ఎదురైన వెతలు, ఇబ్బందులనుసైతం లెక్కచేయని 'దిటవుగుండెలు' సల్పిన సాహసం!

ఒక పోరాటం విజయవంతం కావాలన్నా, దాస్యశృంఖలాల్లో మగ్గుతున్న ప్రజలు విముక్తులు కావాలన్నా అంత సులభం కాదు. ఆ పోరాటం ఎంతగా ప్రజల్లోకి చొచ్చుకుపోయిందంటే గెరిల్లా దళాలుకాక సోవియట్‌లో చివరికి ప్రజలే తిరుగుబాటు బావుటా ఎగరేశారు. తమను, తమ దేశాన్ని రక్షించుకోవడంకోసం పోరాటంలో భాగస్వామ్యులయ్యారు.

వీరవనితగా, గెరిల్లా కుటుంబానికి తల్లిగా సేవలందించిన మార్ఫ, తప్పనిసరి పరిస్థితుల్లో నికొలయ్‌కు రంపంతో శస్త్రచికిత్స చేసిన త్సెస్సార్స్కియ్, గడ్డకట్టే మంచులో వట్టి పాదాలతో ఇబ్బందిపడుతున్న గెరిల్లాలకోసం నారచెప్పులు తయారుచేసిన కొరొల్యోవ్, చనిపోవాల్సిన సమయమంటూ ఆసన్నమైతే శత్రువులను హతమారుస్తూ చనిపోవాలనే వీరోచితుడు గ్రీష, అందుబాటులో వున్న పనిముట్లతోనే మెషీన్‌గన్‌లను అవలీలగా బాగుచేసే రీవస్, మైళ్ల దూరాన్ని కాలినడకతో అధిగమించి సందేశాలను చేరవేసే చిట్టి కోల్యా, వాలోద్యా... మహాయజ్ఞానికి తోడైన దర్పులెన్నో! ఎదురయ్యే ఉదాత్త పాత్రలెన్నో! లేకుంటే ఆ మహత్తర విజయం సాధ్యమయ్యేనా?! కుజ్నెత్సోవ్, చిట్టి కోల్యా, నికొలయ్, ప్రిహోద్కా, జోర్జ్, ఇవనోవ్... వీరంతా ఈ నవల పూర్తయ్యేసరికి మనకు చిరపరిచితులైపోతారు.

'ఊక చూపించి ముసలి పిచ్చుకనుకూడా పట్టలేం' వంటి సామెతలు, 'పిక్క సత్తువకొద్దీ పరుగెత్తడం' వాడుక పదాలను ఉదహరిస్తూ అనువాదకుడు ఈ పుస్తకాన్ని పాఠకులకు మరింత దగ్గర చేశారు. నవలలోని సారాంశం సులువుగా అర్థమయ్యేలా సరళమైన వర్ణనలను ఆసరా చేసుకున్నారు. చదువరులకు ఇట్టే వంటబట్టే వ్యంగ్యాన్ని జోడించారు. ఇందులోని పదాలన్నీ నిత్యజీవితంలో అలవోకగా వచ్చిపడేవే. ఇవన్నీ పాఠకులను ఆసక్తికరంగా చదివించే లక్షణాలే. భాషపై ఎంతో పట్టు వుంటే తప్ప ఇది సాధ్యం కాదు. అందుకు అనువాదకునికి అభినందనలు.

మరో ప్రపంచ నిర్మాణానికి నేను సైతం ఒక ఇటుక కావాలి. జగన్నాథ రథచక్రాలకు ఒక ఇరుసుగా మారాలి... అన్న ఆవేశం ఈ నవల చదివితే మనలో ఉదయిస్తుంది. అగ్నికణమై రగులుతుంది. ఆ దిశలో కర్తవ్యోన్ముఖులను చేయడంలో కరదీపికలా నిలబడుతుందీ నవల. ఈ ఆలోచనను రేకెత్తించిన 'దిటవుగుండెలు'కు లాల్‌సలామ్'.

- కె. అరుణ



తలారి తీర్పు
నాటికల సంపుటి
విడదల సాంబశివరావు
వెల : 60/-, పేజీలు : 79
ప్రతులకు
విడదల సాంబశివరావు
3-173/1
పండరీపురం
7వ లైను
చిలకలూరి పేట, గుంటూరు
ఫోన్ : 9866400059





గణిత విజ్ఞానం
పూజ్యం కామేశ్వర శర్మ
పేజీలు : 283
వెల : 125
ప్రతులకు
దీప్తి బుక్‌హౌస్
మ్యూజియం రోడ్,
విజయవాడ - 2

కథ

పిచ్చితల్లి



- వి.ఎస్.ఆర్. మౌళి

ఓ రోజు కామయ్య తాగి ఇంటికొచ్చాడు. చుక్కమ్మ విలవిల్లాడిపోయింది. అలిగింది. చుక్కమ్మంటే కామయ్యకి ప్రాణం. తన చుక్కమ్మకి కోపం, బాధ కలిగితే భరించలేడు. బతిమాలాడు.

"ఇదిగో సుక్కీ, ఈసారికి సెమించెయ్యి. మల్లా తాగనంటే తాగను. నీ బుంగమూతి మీదొట్టు" అన్నాడు చుక్కమ్మ పొంగిపోయిది.

"అదికాదు మామా, మనకిద్దరు పిల్లలున్నారు. గుట్టుగ, దర్జాగా బతుకుతున్నాం. ఎంతమంది తాగి నాశనమైపోతున్నారు. అందుకే నాబయం" అంది.

"నీనంటే నీకెంత పేమే" అన్నాడు దగ్గరకు లాక్కుంటూ.

ఈరిగాడికి ఐదోఏట కరువొచ్చింది. నీళ్లులేవు, పనుల్లేవు. పస్తులతో అల్లల్లాడిపోతున్నారు ప్రజలు. పట్నంలో ఏదన్నా పని చూసుకుందామని భార్యకి చెప్పాడు. చుక్కమ్మకిష్టంలేదు. అయినా తప్పదు.

చుక్కమ్మ ఏడ్చేడ్చి సొమ్మసిల్లిపోయింది. పొలానికి వెళ్తున్న సారెమ్మ చూసి దగ్గరికెళ్లి రెండుమూడు సార్లు పిలిచింది. వులుకులేదు. పలుకులేదు. ఎండ చుర్రుమంటోంది.

'ఇయాల సూరీడెందుకో మండిపడతన్నాడు' అనుకుంది. సారెమ్మ పెనిమిటికి అంబలి తీసుకుని వెళ్తోంది. సీసాలో నీళ్ల చుక్కమ్మ మొఖమ్మీద చల్లింది. చుక్కమ్మ నెమ్మదిగా కళ్లు తెరిచింది. చాలా నిస్త్రాణంగా వుంది. లేవలేకపోయింది. సారెమ్మ తపేలాలోని అంబలిని కొద్దిగా మూతలోకి వంచి ఆమె నోటికందించింది. చుక్కమ్మ ఆవురావురుమని నాలుగ్గుటకలు వేసింది.

"అవును గానీ ఎంటిది? పొద్దస్తమానం పొయినోడి గురించి బెంగెట్టుకుని ఇట్టా ఏడుస్తుంటే నీ ఆరోగ్యమేటవుద్ది?"

సారెమ్మ మాటలకి చుక్కమ్మలో దుఃఖం పెల్లుబికింది. వెక్కి వెక్కి ఏడ్చింది.

"అరె సెబతావుంటే నీక్కాదేటి? ఎల్లు జాగర్తగా ఇంటికెల్లు. శానా ఏలయింది. నా మామకి ఆకలేస్తా వుంటది" అని కొంతవరకు దిగబెట్టింది.

చుక్కమ్మ నెమ్మదిగా గుడిసె చేరి ముఖం తుడుచుకుంది. పెద్దకొడుకు ఈరిగాడు గుర్తొచ్చాడు. ఎంకటేశు చిన్నోడు. ఈరిగాడి పెళ్లాం లచ్చిమికి అత్త, మరిది లంపటం అనిపించింది. వీలు దొరికినప్పుడల్లా అత్తను సాధించడం సరదా. ఏ కారణం లేకుండా కూడా ఎంకటేశుని కసురుకుంటుంది. వాళ్లిద్దరికీ చాలీచాలని తిండి పెట్టేది. ఈరిగాడు ఇదేం పట్టించుకోడు. అప్పుడప్పుడు తాగొచ్చేవాడు. చుక్కమ్మ గుండె లబలబలాడేది.

'ఓరినాయనో, ఆ ముదరష్టపు తాగుడేందిరా. సక్కంగుండరా' అనేది.

"ఎహె, ఏంటే నీ ఎదవగోల? పెబుత్వమే తాగమని ఎక్కడ పడితే అక్కడ మందు షాపులు పెట్టించారు. దరమపెబువులు..." కొడుకు మాటలు విని నెత్తి కొట్టుకుంది చుక్కమ్మ.

"ఆల్లకేది పోనాది. ఆల్లకి డబ్బు కావాల. జనాలెలా సస్తే ఆల్లకేం? అది ఇసంరా"

ఈరిగాడికి చిర్రెత్తింది. "ఆపెహె నీగోల. అది ఇసంగాదు. అమృతం"

'అది కాదురా అబ్బీ. ఇట్టా తాగి తగలెడితే ఇల్లెలా గడుస్తదిరా? ఒల్లేటయిపోద్ది. బుడ్డోడికి నాలుగచ్చరం ముక్కలు చెప్పించాల" అంది చుక్కమ్మ.

లచ్చిమి సర్రున వచ్చింది. "ఓయబ్బో. సదివి ఎవుల్నుద్దరించాల. మీ ఇద్దరికి తిండెట్టడమే దండగ. యాడనుండి తేవాల" అత్తమీద కస్సుమంది.

చుక్కమ్మ మనసు చివుక్కుమంది. "ఒసే నోరు మూయవే, ఏటా నీలుగుడు. ఆడు ముందు నాకొడుకే" అంది చేతులాడిస్తూ.

"అమ్మా" బిగ్గరగా అరిచాడు ఈరిగాడు.

"ఇదంతా దేనిగ్గాని అది తప్పేటన్నది? వున్నిసయం సెప్తాను. ఈడ సంపాదన ఎవ్వరికీ చాలదు. అందుకని నేను, లచ్చిమి పట్నం ఎల్లిపోతాం" అన్నాడు.

చుక్కమ్మ నోరెల్లబెట్టింది. కాసేపటికి తేరుకుని "పట్నమా? ఏమే ఇదంతా నీకు పుట్టిన బుద్దేనా. ఎంత జాణవే. నంగనాచిలా సూత్తన్నావు" కోడలు మీద చుక్కమ్మ.

"దాన్నెందుకంటావు. సూడు. ఈడ్ని ఏదన్నా పన్లో పెట్టేయ్. నాలుగు డబ్బులొస్తాయి. సదివేటి సెయ్యాల. మనమెంత సాకిరి సేసినా రెండు పూటలా బువ్వకే సాలదు. ఏమెట్టి సదివిస్తావు ఆడ్ని" కొడుకు మాటలకి చుక్కమ్మ మూగదైంది.

'అదేట్రా పెద్దోడా. మనకి మాత్రం ఎవరున్నార్రా? నువ్వు పట్నం పోతనంటివి కదరా. ఏదో సూసి కూసింత డబ్బు పంపితే సాలురా" అంది ఎలాగో నోరు పెగల్చుకుని.

లచ్చిమి పెద్ద గొంతుతో "ఓయత్తోవ్, సూడు అసుంటాశలేం పెట్టుకోమాక. ఎత్తి పంపటానికి ఏటుందాడ? ఏదో ఆడికిబోతే నాలుగురాళ్లు ఎనకేసుకోవచ్చనుకుంటే నీ కతేటి? మీ బతుకులు మీరు సూసుకోండి" అంది.

"ఏటే రాలుగాయి మాటలు? నా కొడుకుని నాక్కాకుండా సేసి నువ్వేం బాగుపడ్తవే. అయినా నిన్నని లాబమేటి? నా కడుపున అసుంటాడు పుట్టాడు. థూత్తెరి" ఆవేశపడింది చుక్కమ్మ.

* * *

చుక్కమ్మ లేచేసరికి బాగా పొద్దుపోయింది. ఎంకటేశు జ్వరంతో మూలుగుతున్నాడు. ఈరిగాడు, లచ్చిమి అలికిడి లేదు. రెండుసార్లు పిలిచింది. సమాధానం లేదు. మెల్లగా లేచి ఇల్లంతా చూసింది. కొడుకూకోడలి బట్టలు, వస్తువులు లేవు. గుడిసె బయటికి వచ్చి కేకేసింది. బదులులేదు. ఆమెలో ఏదో అనుమానం. భయం ఒళ్లంతా జరజర పాకాయి.

"ఓరి నాయనా, ఓరి దేవుడో, ఎంత పని సేసినావురా కొడకా, ఇదంతా ఆ మాయదారిదే సేసింది. నాకేం దారో" శోకాలు తీయసాగింది.

నలుగురూ పోగయ్యారు. "ఏం జరిగింది

సుక్కమ్మా, తెల్లారేసరికి ఈ ఏడుపేటి?" సారెమ్మ ప్రశ్నకి చుక్కమ్మకి మరింత బాధ కలిగింది. తల బాదుకుంది.

"ఏం సెప్పనమ్మా. ఆ సుప్పనాతి కోడలు నా కొడుక్కేం మందెట్టేసిందో, సెప్పాపెట్టకుండా ఇద్దరూ ఎళ్లిపోయారు" అంది ముక్కు చీదుతూ.

"అసలేటి జరిగింది?" ఓ పెద్దోడడిగాడు.

చుక్కమ్మ విషయం వివరంగా చెప్పింది. ఈ అలజడికి జ్వరంతో పడున్న ఎంకటేశు మూలుగుతూ, తూలుతూ బయటికి వచ్చాడు. చుక్కమ్మ మళ్లీ బావురుమంది.

"ఒరే ఎంకటేశు మీ అన్న ఎంతపని సేసిండో సూశావా? అడి పెళ్లాం కొంగట్టుకుని నిన్నూ నన్నూ ఒగ్గేసి ఊరిడిసి ఎళ్లిపోయాడు" అంది.

ఎంకటేశుని పట్టుకున్న చుక్కమ్మ తుళ్లిపడింది. "ఓలమ్మో ఈడొల్లు కాలిపోతుంది. నేనేటి సేసేది బగమంతుడా" అంది గోలగా.

ఆ పల్లెటూర్లో వున్న ఒకే ఒక సంచి వైద్యుడి దగ్గరకు పరిగెత్తింది. బొడ్డునున్న అయిదు రూపాయలిచ్చింది. ఆ సంచి వైద్యుడు ఏదో మందిచ్చాడు. ఎంకటేశు జ్వరం మూణ్రోజులకు గానీ తగ్గలేదు. ఇంట్లో నూకలన్నా లేవు. వాళ్లని, వీళ్లని అడిగి చారెడు నూకలు తెచ్చి జావకాసింది. ఎంకటేశు చేత కాస్త తాగించి, తనింత తాగింది. చుక్కమ్మకి భర్త బతికున్న రోజులు గుర్తొచ్చాయి.

* * *

కామయ్య మనిషి నిండుగా, దర్జాగా వుండేవాడు. వ్యవసాయ కూలి పని చేసినా, కామందుగానే వుండేవాడు. తిండికి లోటులేదు. మొగుడు పంచెకట్టి, జుబ్బా వేసుకుని నోట్లో చుట్ట పెట్టుకుని గుప్పు గుప్పుమని పొగవదుల్తూ నడిచి వెళ్తుంటే

'ఓరీడి సోకుమాడ ఈ బగమంతుడు ఈడ్ని ఏ దొరలింట్లోనో పుట్టించకుండా ఇలాగ సేసినాడేటి?' అనుకుని మురిసిపోయేది. అదేమాట ఇరుగుపొరుగులతో చెప్పింది. మొగుడితోనూ చెప్పింది. కామయ్య పెళ్లాం కళ్లలో కళ్లుపెట్టి చూస్తూ అదోలా నవ్వుతూ

"నిజమేనేటే చుక్కీ" అన్నాడు.

చుక్కమ్మ సిగ్గుతో మెలికలు తిరిగి పోతూ "ఔను మామా. సత్తె పెమానకంగా. "కానిదిగో ఇప్పుడే సెబతన్నా పక్కసూపులు, ఎదవేసాలు ఏసావో నానొల్లను" అంది భర్త మీసం పట్టి లాగుతూ.

కామయ్య పకపక నవ్వి "ఓసి ఎర్రిదానా నువ్వు నిజంగా సుక్కవేనే. నానెసుంటోడ్నో నీకు తెల్దేంటి" అన్నాడు కన్నుగీటుతూ.

"ఇదిగో ఆ యెదవేసాలే వద్దంది"

కామయ్య భార్యతో "ఓసోసి ఎంత కోపమొచ్చిందే" అన్నాడు.

ఓ రోజు కామయ్య తాగి ఇంటికొచ్చాడు.

చుక్కమ్మ విలవిల్లాడిపోయింది. అలిగింది. చుక్కమ్మంటే కామయ్యకి ప్రాణం. తన సుక్కమ్మకి కోపం, బాధ కలిగితే భరించలేడు. బతిమాలాడు.

"ఇదిగో సుక్కీ, ఈసారికి సెమించెయ్యి. మల్లా తాగనంటే తాగను. మీ బుంగమూతి మీదొట్టు" అన్నాడు చుక్కమ్మ పొంగిపోయింది.

"అదికాదు మామా, మనకిద్దరు పిల్లలున్నారు. గుట్టుగ, దర్జాగా బతుకుతున్నాం. ఎంతమంది తాగి నాశనమైపోతున్నారు. అందుకే నాబయం" అంది.

"నీనంటే నీకెంత పేమే" అన్నాడు దగ్గరకు లాక్కుంటూ.

ఈరిగాడికి ఐదోఏట కరువొచ్చింది. నీళ్లులేవు, పనుల్లేవు. పస్తులతో అల్లల్లాడి పోతున్నారు ప్రజలు. పట్నంలో ఏదన్నా పని చూసుకుందామని భార్యకి చెప్పాడు. చుక్కమ్మకిష్టంలేదు. అయినా తప్పదు.

"మామా ముందు నువ్వు పోయి పని దొరగ్గానే కబురు సేస్తే అందరం పోవచ్చు" అంది. కామయ్య సరే అన్నాడు.

పట్నం పోయిన కామయ్య ఎక్కువ రోజులు కాకుండానే తిరిగొచ్చాడు. మొగుడ్ని చూసి చుక్కమ్మ ఆశ్చర్యపోయింది. ఆమె కళ్లవెంబడి నీళ్లు కారిపోతున్నాయి. ఏనుగులాంటి తన మామ పీనుగలాగయ్యాడు. పిల్లలిద్దరూ తండ్రిని చూసి జడుసుకున్నారు.

"ఏం జరిగింది మామా, ఏటిలాగయిపోనావు" కామయ్య మాట్లాడలేదు. వచ్చే దుఃఖాన్ని కష్టమ్మీద ఆపుతున్నాడు.

"మాటాడవేంటి మామా, పనేటి దొరకలేదా?" కామయ్య "సుక్కీ" అంటూ అరిచి కిందపడిపోయాడు. చుక్కమ్మ గోలగోలగా ఏడుస్తోంది. మర్నాటికే కామయ్య రక్తం కక్కుకుని, భరించరాని బాధననుభవిస్తూ ప్రాణం వదిలేశాడు. చుక్కమ్మ, పిల్లలు ఏడ్చారు.

"ఓరి దేవుడో, ఎంతన్నేయం సేసినావురా, ఈ పిల్లల్ని పెట్టుకుని ఎట్టా బతికేది?" అంటూ ఏడ్చి ఏడ్చి గుండె రాయిచేసుకుని బండ చాకిరి చేసి పిల్లల్ని పోషించింది. ఈరిగాడికి పెళ్లి చేసింది.

'కట్టుకున్నోడు ఈ లోకమొగ్గేసి పోయాడు. కన్నకొడుక్కి రెక్కలొచ్చి ఇల్లిడిచిపోయాడు' అని నిట్టూర్చింది.

* * *

ఎలాగయినా ఎంకటేశుని చదివించాలని చుక్కమ్మ నాలుగిళ్లలో పనిచేస్తూ, అడపా దడపా తెలిసిన వాళ్లకి సాయం చేస్తూ రెక్కలు ముక్కలు చేసుకుని చేతనయింది సంపాదిస్తోంది. తను చదివి ఉద్యోగం చేసి తల్లిని సుఖపెట్టాలనుకున్నాడు ఎంకటేశు.

ఉదయం నుండి మబ్బులు దట్టంగా వున్నాయి. చినుకులు మొదలై చూస్తుండగానే వర్షం పెద్దదైంది. చుక్కమ్మ ఎంకటేశుకోసం చూస్తుంది. సాయంత్రం నాలుగైంది. వాన తగ్గలేదు. ఏటికి వరదొచ్చింది. గెడ్డ పొంగిపోయింది. ఎక్కడో పిడుగు పడింది. ఇళ్లలోకి నీరొచ్చేసింది.

"సుక్కమ్మా రాయే. గుడికాడికి పోదాం. ఈడుంటే పెమాదం"

"నేరాను. మా ఎంకటేశు రాలేదు. యాడున్నాడో"

"ఇసక్కాల్వ కాడికి మనోల్లెల్లారు. బెంగలేదు. అంతా ఆంజనేయుని గుడిదగ్గరకి చేరారు.

తలారి పరుగెత్తుకుంటూ వచ్చి "బడి కూలిపోనాది. శానామంది పిల్లలు కిందుండిపోనారు" అన్నాడు.

చుక్కమ్మ పిచ్చిదానిలా అరుస్తూ పరుగెత్తసాగింది. అంతా ఏడుపులూ, కేకలు. వర్షం కాస్త తెరిపిచ్చింది. అతి కష్టమ్మీద దూలాలు, స్తంభాలు, విరిగిన గోడలు తొలగించసాగారు. స్తంభం కింద నలిగిపోయిన ఎంకటేశుని బయటికి లాగారు. చుక్కమ్మ తెలివి తప్పి పడిపోయింది.

అప్పట్నుండి చుక్కమ్మ దాదాపు పిచ్చిదే అయింది. ప్రతిరోజు బడికెదురుగా కూర్చుని ఎంకటేశుని తల్చుకుని ఏడుస్తుంటుంది.

ఎవరన్నా అడిగితే "మా ఎంకటేశు ఒస్తాడు. ఆడికోసమే సూత్తన్నాను. అడు పెద్దాపీసరు అవుతాడు" అంటుంది.

పట్నంలో ఈరిగాడికీ విషయం తెల్సి బాధపడ్డాడు.

లచ్చిమి "ఇదిగో మీయమ్మ ఒంటిమీద గొలుసుంది. ఏదో కాస్త బాధ నటించి ఆ గొలుసు తీసేసుకో" అని సలహా ఇచ్చింది.

చీకటి పడిన తర్వాత దొంగలా తన ఊరువచ్చి ఇంటికి వెళ్లాడు. తల్లిమీద ఎంతో ప్రేమ ఒలకబోసి, ఓదార్పు మాటలు చెప్పి ఆమె మెడలో బంగారు గొలుసును కాజేసి తెల్లవారకముందే తల్లిని వదిలి వెళ్లిపోయాడు.

★

గుర్రాల గురుతులు



మానవుడు అనేకానేక జంతువులను మచ్చిక చేసుకున్నాడు. పెంపుడు జీవులుగా మార్చుకున్నాడు. వాటినుండి కొత్త జాతులను సృష్టించుకున్నాడు. వాటిని వేటాడాడు. భోం చేశాడు, పని చేయించుకున్నాడు. తెలిసో తెలీకో కొన్ని జాతులను అంతరింప చేశాడు. ఏతావాతా జంతువుల నుండి లెక్కలేనన్ని లాభాలను పొందుతూనే వున్నాడు. అటువంటి అనేకానేక జంతువులలో పశువులు, మేకలు, గొర్రెలు, శునకాలు అతిసాధారణమైనవైతే, గుర్రాలూ, ఏనుగులు ఏమీ తక్కువ కాదు. శునకాలను 'మానవుల బెస్ట్ ఫ్రెండ్స్' అన్నా, మానవ చరిత్రను రచించింది మాత్రం అశ్వాలే అనడంలో అతిశయోక్తి లేదు.

- డా॥ కాకర్లమూడి విజయ్

వేలాది ఏళ్ల నుండి మానవుడికి అతి ఉపయుక్తమైన జంతువుగా గుర్రం పేరొందింది. ఒకప్పుడు భూమార్గ ప్రయాణానికి అతి నమ్మకమైన వాహనం గుర్రమే. తొలి మానవులు గుర్రాలనే వేటాడినా, ఆ తర్వాత ఆ గుర్రాలపైనే ఇతర జంతువులను వేటాడడం ప్రారంభించారు. గుర్రాలపై రాజ్యాలను జయించారు మధ్యయుగ పాలకులు, యూరోపియన్లు గుర్రాలపైనే ఆఫ్రికా, అమెరికా, భారత భూభాగాలమీద పాగా వేశారు. నెపోలియన్, అలెగ్జాండర్ వంటి వారు అశ్విక దళాలపైనే ఆధారపడి యుద్ధాలు చేశారు. ఆ విధంగా చరిత్రలో మానవుడిని మోసుకుని కొత్త కొత్త అధ్యాయాలు సృష్టించింది గుర్రం.

గుర్రం చూడగానే శక్తి, పటుత్వం ఉట్టిపడుతూ దేనికైనా సిద్ధం అనిపించేలా ఠీవీగా, అందంగా, దర్జాగా, దర్పంగా కనిపించే జంతువు. మిగతా చాలా జంతువుల్లా కాకుండా గుర్రంలో ఒక ఆకర్షణ ఉంది. శరీర నిర్మాణంలో విశిష్టత వుంది. ఆకృతిలో విలక్షణ వుంది. దాని మెడపైన వెంట్రుకల వరుసలో గానీ, దాని తోకలో గానీ, దాని పరుగులో గానీ ఒక అనిర్వచనీయమైన లయ వుంది. దాని గిట్టల చప్పుడులో సంగీతం వుంది. మొత్తానికి గుర్రంలో ఒక రాజసం వుంది.

ఇంతటి రాజసాన్ని మానవుడు లొంగదీశాడు. వేలాది సంవత్సరాల నుండి దానితో సేవలు చేయించుకుంటున్నాడు. వేటకీ, ఆటకీ, ఆహ్లాదానికీ, ఆక్రమణకీ గుర్రాన్నే ఆశ్రయించాడు. మహా సామ్రాజ్యాలని నిర్మించడానికీ, నేల కూల్చడానికీ గుర్రాన్నే సాయం అడిగాడు. వ్యవసాయం, వ్యాపారం విస్తరించడానికి గుర్రాన్ని వాడుకున్నాడు. వార్తాహరులు గుర్రాలపైనే కీలక సమాచారాలను సుదూర గమ్యాలకు చేరవేశారు. రాజ్యాల మధ్య సయోధ్యలకు మేలు జాతి గుర్రాలను బహుమతులుగా మార్చుకున్నారు. అక్కడక్కడా కేంద్రీకృతమైన మానవ గుంపులను విశ్వవ్యాప్తంగా కలిపింది గుర్రమే.

చరిత్రకు పూర్వం గుర్రాన్ని సేవకు వినియోగించలేదు. నైలు, యూఫ్రటీస్ ప్రాంతాలలో స్థిరపడ్డ వారు వ్యవసాయానికి ఎద్దులనే లంకించుకున్నారు. ఆ తరువాత సుమారు 50000 ఏళ్ల క్రితం సంచార జాతులు గుర్రాలను మచ్చిక చేసుకున్నారు. వాటిపై స్వారీ చేశారు. వాటిని అభివృద్ధి చేశారు. వాటితో సేవ చేయించుకున్నారు. అప్పటికి చక్రం మరింత మెరుగవ్వడంతో రథాల వంటివి ప్రవేశించాయి. గుర్రాలు ఆ రథాలను యుద్ధభూమి వరకు తీసుకుపోయేవి. క్రమంగా గుర్రాలే యుద్ధంలో పాల్గొనేవి.

నాగరికత కాస్త అభివృద్ధి చెంది రోమన్లు నునుపైన, తిన్నని మార్గాలు రూపొందించాక గుర్రాల లాగే వాహనాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఆ రోజుల్లోనే గుర్రపు వాహనాల్లో రోజుకు 80 మైళ్లు ప్రయాణించేవాళ్లు. ఇంగ్లాండులో వ్యవసాయానికి గుర్రాల వాడకం మధ్యయుగంలో పెరిగింది. కానీ వ్యవసాయంలో గుర్రాలు అంతగా ప్రాచుర్యం పొందలేదు. కానీ పశువులను కాయడానికి అవి బాగా పనికివచ్చాయి. ఈనాటికీ అమెరికాలోని కౌబాయ్ గుర్రాలనే వాడతాడు.

***

గుర్రం విశాలమైన బయళ్లలో సంచరించే జీవి. మానవుడి కన్నా ఎన్నోరెట్లు ఎక్కువ శక్తి, వేగం, శరీర నిర్మాణం గలదే అయినా, ఎప్పుడూ ఎక్కడా మానవుడిపై తిరుగుబాటు చేసిన దాఖలాలు లేవు. మందలో చిన్నవాటిని క్రమశిక్షణలో పెట్టడానికో, లేదా అరుదుగా ఒక ఆడ గుర్రానికోసం రెండు 'స్టాలియన్లు' ఢీకొనడమో తప్పితే గుర్రాలలో కోపం, క్రూరత్వం వుండవు.

గుర్రం సంపూర్ణ శాకాహారి. పైగా దానికి ప్రత్యేకమైన రక్షణ నిర్మాణాలు (పదునైన పళ్లు, కోరలు గోళ్లు, కొమ్ములు వంటివి) వుండవు. కానీ దాని చురుకైన కళ్లు, చెవులు, జ్ఞాపక శక్తి, అద్వితీయ కాలిబలం శత్రువుల బారినుండి తప్పించుకోగల శక్తినిస్తాయి.

సహజ వాతావరణంలో అడవి గుర్రాలు చాలా సాధారణ జీవనం గడుపుతాయి. మందను ఒక మగ గుర్రం (స్టాలియన్) నడిపిస్తుంది. మందలో అతి శక్తివంతమైన, తెలివైన స్టాలియన్‌ని ఆడ గుర్రాలు (మేర్) ఎంచుకుంటాయి. ఆ విధంగా అతి శ్రేష్ఠమైన సామర్థ్యం తరతరాలకు కొనసాగించబడుతుంది.

గుర్రాలు ఎప్పుడు మచ్చిక అయ్యాయి అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. క్రీ.పూ సుమారు ముప్పైవేల సంవత్సరాల క్రితం గుహల గోడలపై గుర్రాల చిత్రాలను ఆదిమ మానవులు చిత్రించారు. కానీ అవి మచ్చిక చేయబడ్డ దాఖలాలు లేవు. ఆ గుర్రాలని ఆనాటి మానవులు వేటాడి తినేవారు కాబట్టి గుర్రాల మచ్చిక ఏ కాలంలో జరిగిందో కచ్చితమైన ఆధారాలైతే లేవు. అయితే క్రీ.పూ 20వేల సంవత్సరాల క్రితం నాటి తవ్వకాలలో బయటపడ్డ రథాల అవశేషాల వల్ల గుర్రాల మచ్చిక దాదాపు నలభై యాభై వేల సంవత్సరాల క్రితమే జరిగి వుండవచ్చని తెలుస్తోంది. అది మచ్చిక చేసుకోబడ్డ గుర్రాలని మన పనుల నిమిత్తం వాడుకోవడం మొదలు పెట్టక ముందు మాంసం కోసమే పెంచేవారని కొన్ని ఆధారాలు చెబుతున్నాయి.

అలాగే తొలుత గుర్రాలను బండ్లను లాగడానికి వాడేవారా లేక వాటిపై స్వారీకి వినియోగించేవారా అన్నది ఇంకా తేలలేదు. ఇప్పటి వరకు లభించిన ఆధారాల ప్రకారం వాటిని బండ్లను లాగడానికే ముందుగా వినియోగించారు.

యుద్ధాలలో గుర్రాల వినియోగం సుమారు 5000 ఏళ్ల క్రితమే జరిగింది. మలేషియా, సుమేరియా ప్రాంతాలలో ఆ మేరకు ఆధారాలు లభించాయి. క్రీస్తుపూర్వం 1600 కాలంలో రథాలకు గుర్రాలను పూన్చి యుద్ధం చేసేవారు. ఆ తరువాత కాలంలో రథాల కన్నా గుర్రంపై కూర్చుని చేసే యుద్ధ కళ వ్యాప్తి

చెందింది. అటువంటి అశ్వదళాలే యుద్ధాలలో అద్భుత విజయాలు సాధించి పెట్టాయని చరిత్ర చెబుతుంది. యుద్ధాలలో అశ్వదళాల వైభవం మొదటి ప్రపంచ యుద్ధం నుండీ క్రమంగా తగ్గింది. రెండవ ప్రపంచయుద్ధంలో కొన్ని అశ్విక దళాలు వాడినా, ఆ తరువాత అవి దాదాపు కనుమరుగైపోయాయి. అయితే కొన్ని దేశాలలో అశ్వికదళం ఇంకా వుంది. కాకపోతే వాటి వినియోగం వేరు. ప్రపంచం మొత్తంలో ఈనాటికీ యుద్ధానికి సిద్ధంగా వున్న అశ్విక దళం భారత సైన్యంలో వుండడం మనకు గర్వకారణం.

యుద్ధాల కొరకు అశ్వాలను తర్ఫీదు చేయడంపై ఏకంగా గ్రంథాలే రచించబడ్డాయి. వాటిలో అత్యంత పురాతనమైనది క్రీస్తుపూర్వం 1350లో కిక్కులి అనే నిపుణుడు రాసింది. క్రీస్తుపూర్వం 360లో గ్రీకు అశ్వికదళాధిపతి జీనోఫోన్ కూడా 'హిప్పికె' అనే గ్రంథం రచించాడు. ఆసియా నుండి క్రీస్తుపూర్వం 323లో కౌటిల్యుడు రాసిన గ్రంథం అశ్వాల శిక్షణను వివరిస్తుంది.

దక్షిణాసియా లో కనీసం క్రీస్తుపూర్వం రెండవ సహస్రాబ్ది నుండి గుర్రాల ఉనికి ఉందని అంచనా. అంతకుముందే గుర్రాల మధ్య ఆసియాలో మచ్చిక చేసుకోబడ్డాయి. అశ్వాల ప్రస్తావన మన వేదాలలో కూడా వుంది. రుగ్వేదంలో అశ్వాల చోదకుడిని 'మారుత్' అనే వర్ణన వుంది. యజుర్వేదంలో అశ్వమేధయాగం ఒక ముఖ్యాంశం. అధర్వణవేదంలో గుర్రాల వ్యాపారం గురించి వుంది.

ప్రాచీన యుగాలలో హియాలయాల వద్ద నివసించే అశ్వజాతి గత మంచు యుగంలో అంతరించిపోయింది. క్రీస్తుపూర్వం 2265 - 1480ల మధ్య అలహాబాద్ ప్రాంతంలోనూ, క్రీస్తుపూర్వం 1500 - 1300ల మధ్య కర్ణాటక ప్రాంతంలోనూ, క్రీస్తుపూర్వం 2200లో మొహంజదారో లోనూ వివిధ జాతుల గుర్రాలు వుండేవని ఆనవాళ్ళు లభ్యమయ్యాయి.

గత మంచు యుగం తర్వాత (10000 ఏళ్ల క్రితం) మూడు విశిష్ట జాతుల గుర్రాలు ఆవిర్భవించాయి. అవే అన్ని ఆధునిక గుర్రపు జాతులకు మూలం. ప్రస్తుతం 150 జాతులకంటే ఎక్కువ ఉన్నాయి. వీటిలో వైవిధ్యం కూడా అంత విస్తృతంగా వుంటుంది. 'ఫలాబెల్లా' అనే జాతి గుర్రం కేవలం 75 సెంటి మీటర్ల (30 అంగుళాలు) ఎత్తు పెరుగుతుంది. ఈ అతి తక్కువ ఎత్తుగల జాతి తొలుత అర్జెంటీనాలో పెంచబడింది. అతి ఎత్తు జాతి ఇంగ్లండులో అభివృద్ధి చేయబడ్డ 'షైర్' . ఈ జాతి గుర్రాలు కనీసం 170 సెం.మీ (70 అంగుళాలు) ఎత్తు పెరుగుతాయి. ఇవి చాలా శక్తివంతమైనవ కూడా టన్ను బరువును సునాయాసంగా లాగేయగలవు. గుర్రాల ఎత్తు నేలనుండి వాటి ముందు 'భుజాల' వరకు కొలుస్తారు.

'క్వార్టర్ హార్స్', 'థరోబ్రెడ్' రకాలు అతి వేగవంతమైనవి. క్వార్టర్ హార్స్‌లు వేగంగా పరిగెడతాయి. అవి ఒక నిమిషంలో ఒకటిన్నర కిలోమీటరు పరిగెడతాయి.

గుర్రాలలో అరబ్బు గుర్రానికి ప్రత్యేకత వుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకోగల సామర్థ్యమున్న ఈ మహా అందమైన జాతి ఇప్పటికీ విశిష్టమే. చాలా మంది ఈ జాతి గుర్రాలను తెచ్చి కొత్త రకపు జాతులను అభివృద్ధి చేస్తుంటారు. అలా అభివృద్ధి చేయబడిందే 'థరోబ్రెడ్'. ఈ గుర్రాల ఊపిరితిత్తులు, కాళ్లు అధిక శక్తివంతమైనవి. అందువల్ల అవి పరుగుపందాలకు శ్రేష్ఠమైనవి.

గుర్రాలకు చర్మంపై వెంట్రుకలుంటాయి. అవి ఏటా రాలిపోతుంటాయి. కానీ మెడపైన, తోక వెంట్రుకలు మాత్రం ఎప్పుడూ రాలవు. గుర్రాల యజమానులే వాటిని కత్తిరిస్తుంటారు. గుర్రానికి వెంట్రుకలు లాగితే నొప్పి వేయదు. వాటి వెంట్రుకలకు నాడులు వుండవు.



గుర్రాలకు అనేక రంగులు వుంటాయి. అలాగే అనేక మచ్చలూ ఉంటాయి. గుర్రం పరుగుకు కారణం దాని బలమైన, సన్నని కాళ్లే. మిగతా జంతువుల్లా కాలి వేళ్లన్నీ నేలను తాకవు. వేల సంవత్సరాల పరిణామం తర్వాత కేవలం ఒక వేలు మాత్రమే నేలను తాకే విధంగా రూపొందింది. ఆ





వేలు చుట్టూ బలమైన గిట్ట వుంటుంది. మనం 'మడమ' అనే భాగం గుర్రానికి సగం కాలి దగ్గర వుంటుంది. గిట్ట వెనక మెత్తని నిర్మాణం కుదుపులను తట్టుకోగల శక్తినిస్తుంది.

మగ గుర్రాలకు 40, ఆడ గుర్రాలకు 36 దంతాలుంటాయి. వీటికి వెనుక నరాలు వుండవు (నొప్పి వుండదు). పైగా ఆ దంతాలు నిత్యం పెరుగుతూనే వుంటాయి. సరిగ్గా నమిలేందుకు వీలుగా కొన్ని సార్లు దంతాలను అరగదీయవలసి వస్తుంది. వయసుతో పాటు దంతాల సంఖ్య పెరుగుతుంది. పుట్టినప్పుడు పళ్లుండవు. నాలుగు నెలలప్పుడు పైన 4, కింద 4 దంతాలుంటాయి. అయిదేళ్ల వయసులో 12జతల దంతాలుంటాయి. మరే భూచరం కన్నా (ఉష్ణపక్షి మినహా) గుర్రానికి కళ్లు పెద్దవి. గుర్రపు వినికిడి, ఘ్రాణ శక్తులు కూడా అధికమే. ఇక జ్ఞాపక శక్తి కూడా అమోఘమే. కొన్నేళ్ల వరకూ గుర్రాలు తమకు జరిగిన సంఘటనలను గుర్తుపెట్టుకోగలవు.

గుర్రాలు పుట్టిన కొన్ని గంటల లోపే పిల్లలు పరిగెట్టగలవు. అయిదేళ్లకే గుర్రాలు పూర్తి స్థాయిలో పెరుగుతాయి. ఒక ఆడ గుర్రం సాధారణంగా 4-6 సార్లు గర్భం దాల్చుతుంది. అంతకంటే ఎక్కువైన సందర్భాలు కూడా వున్నాయి. సాధారణంగా గుర్రాలు 20-30 సంవత్సరాలు జీవిస్తాయి.

ఎంతటి జంతువులనైనా పంతంతోనో, పట్టుదలతోనో అవసరం కోసమో, ఆనందం కోసమో లొంగదీయడం, మచ్చిక చేయడం, తనకనుకూలంగా మార్చుకోవడం, మార్పుచేయడం మానవుడికే చెల్లింది.

గుర్రపు క్రీడలు

గుర్రాలను మన ఆనందం కోసం కూడా ఉపయోగించుకుంటాం. వాటితో అనేక ఆటలు ఆడతాం. పోలో వంటి ఒక ఆట. అదే విధంగా, వాటితో పందాలు ఏర్పాటు చేయడం మరో క్రీడ.

గుర్రప్పందాలు ఇప్పుడు ఒక రకమైన జూదం స్థాయికి చేరతాయికానీ, ఈ పందాలు గుర్రాలను మచ్చిక చేసుకున్నప్పటి నుండే ప్రారంభమయ్యామని చెప్పుకోవచ్చు. క్రీస్తుపూర్వం 1500లలోనే గుర్రపు రథాల పోటీలు యూరప్, ఆఫ్రికాల్లో విరివిగా జరిగేవి. ప్రాచీన గ్రీసు ఒలింపిక్స్‌లో క్రీస్తుపూర్వం 680లో తొలిసారి గుర్రపు రథాల పోటీ ప్రవేశపెట్టారు. ఆ తరువాత ఆ క్రీడ ఆసియా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇటలీలకు పాకింది. క్రీస్తు శకం 40 -400ల మధ్య రోమన్లు ప్రస్తుతం ఉన్న యుకె ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుతున్నారు. అక్కడ రోమన్లు గుర్రప్పందాలు ప్రవేశపెట్టారు.

గత వందేళ్లలో గుర్రప్పందాలు చాలా మారిపోతాయి. గుర్రాలతోపాటు, వాటి రేస్ కోర్సులు కూడా గణనీయమైన మార్పులు జరిగాయి.

ఒలింపిక్ క్రీడల్లో గుర్రాల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఈక్వెస్ట్రియన్ క్రీడలుంటాయి. వాటిల్లో గుర్రాల సామర్థ్యంతో పాటు, చెప్పినట్లు వినే గుణాన్ని పరిగణిస్తారు. ★





తమాషా జంతువులు

హాయ్ చిన్నారులూ... ఇవాళ మీకోసం విచిత్రమైన జంతువులు వచ్చాయర్రా. చూశారుగా. ఎలా వున్నాయ్! తమాషాగానా! అవునూ మీకు ఇవి అంతగా నచ్చాయా! ఐతే మేం చెప్తాం...నేర్చేసుకుంటారా? ఓకే మీరు రెడీ అయితే మేమూ రెడీనే. మొదలెట్టేద్దాం.

బెర్రీ చేప

ఏమేం కావాలంటే...ఆకులున్న స్ట్రా బెర్రీ పండు, టూత్‌పిక్స్ (పళ్లు కుట్టుకునేవి), నల్ల ద్రాక్ష పళ్లు.

ఎలా చేయాలంటే... స్ట్రాబెర్రీ ఆకులను తుంచేయండి. ఇప్పుడు వాటిని టూత్‌పిక్స్ సాయంతో పండు వెనక గుచ్చండి. బొమ్మలో కనిపిస్తోందికదా. అచ్చు అలాగ. ఇదే చేప తోక. మరో రెండు ఆకులు తీసుకొని చేప మొప్పలు మాదిరిగా టూత్‌పిక్స్ సాయంతో గుచ్చండి. ఇప్పుడు నల్ల ద్రాక్ష తీసుకొని చేప కళ్లలాగా అమర్చండి. దీనికి కూడా టూత్ పిక్ వాడాలి. అంతే బెర్రీ చేప రెడీ. బావుందా.



అరటి ఆక్టోపస్

ఏమేం కావాలంటే... ఒక అరటి పండు, టూత్‌పిక్స్.

ఎలా చేయాలంటే... ముందు జాగ్రత్తగా అరటి పండు తోలు వలవాలి. అదీ ఎనిమిది పీలికలుగా తీయాలి. ఇప్పుడు లోపలి పండును మీరు తినేయొచ్చు. దాంతో మనకేం పనిలేదు. ఇప్పుడు ఈ తొక్కను బొమ్మలో చూపించినట్టు టేబిల్ మీద నిలబెట్టాలి. ఇంక ఆక్టోపస్ కళ్లు కావాలికదా. టూత్‌పిక్ ముక్కలు రెండు తీసుకొని పండు తొడెం కింద గుచ్చాలి. అంతే! అరటి ఆక్టోపస్ రెడీ.



అరటిపండు కుక్క

ఏమేం కావాలంటే... ఐదు చిన్న చిన్న అరటిపళ్లు. చాకు, టూత్‌పిక్స్.

ఎలా చేయాలంటే... ముందు ఒక అరటి పండు తీసుకోండి. ముందుగా పండు చివరి భాగాన్ని కొద్దిగా కత్తిరించాలి. బొమ్మలో చూపించినట్టే. అయితే దాన్ని తిరిగి అదే స్థానంలో కొంచెం పైకి అతికించాలి. టూత్ పిక్ ఉపయోగిస్తారుకదా. ఇదే కుక్క మొహం. ఇప్పుడు పండు తొక్క తీసుకొని కుక్క చెవులు ఆకారంలో కత్తిరించుకోవాలి. దీన్ని కుక్క మొహం మీద టూత్‌పిక్స్ సాయంతో అతికించాలి. ఇప్పుడు కుక్కకు నాలుగు కాళ్లు అతికించాలి. అవేంటనుకున్నారా! అరటిపండు తొడిమలే. వాటిని చాకుతో కత్తిరించి టూత్‌పిక్ సాయంతో గుచ్చాలి. అంతే అరటి పండు కుక్క రెడీ.

♦



మూషికంగారు యాపిల్‌ను చేరేదెలా!



కత్తిరించండి...అతికించండి

ఇక్కడ ఓ కుక్క పిల్ల వుంది. కాకపోతే ముక్కలైపోయింది. దాన్ని అతికించి ప్రాణం పోయాలి. ఎలాగంటే... ముందు వీటిని కత్తిరించండి. తర్వాత అతికించండి. మరి రెడీనా.

ఏవి ఎన్ని?

అబ్బో... ఇక్కడ ఎన్ని జంతువులున్నాయో. అన్నీ కలిసిపోయి వున్నాయి. ఇప్పుడు ఏ జంతువులు ఎన్ని వున్నాయో లెక్కించి చెప్పాలి. మరి లెక్కించండీ....



జవాబు: పొడుగు చేపలు: 8, ఏనుగులు: 5, పొట్టి చేపలు: 7, కోతులు: 5, కంగారూలు: 7, ఖడ్గమృగాలు: 4.

8 తేడాలు కనిపెట్టాలోచ్

పిల్లలూ! ఇక్కడ ఇద్దరు విదూషకులున్నారు! చూడ్డానికి ఒకేలా వున్నారా!! కానీ ఆ ఇద్దరికి 8 తేడాలున్నాయి. అవేంటో గుర్తించి చెప్పాలి. మరి రెడీనా!

జవాబు: టోపీ, ఖాళీ చెయ్యి, తల వెంట్రుకలు, ఊదే బూర, కాలి బూటు, ప్యాంటు మీద వున్న రెండు తెల్ల బంతులు.

పొరపాటు ఏంటబ్బా....!

హేయ్! ఇక్కడో బొమ్మ వుందికదా. అందులో ఒక పొరపాటు వుంది. ఆర్టిస్టు అంకుల్ కావాలనే అలా చేశాడు. ఇంతకీ ఆ పొరపాటు ఏంటో కనిపెట్టాల్సింది మాత్రం మీరే.



జవాబు: ఇప్పుడు యజమాని గ్యారేజీ తలుపు ఎలా వేస్తాడు?

మాటల కోట - 14

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1	2		3	■	4	5		6
7		■	8				■	
	■	9		■		■	10	
11	12		■	13	■	14		■
■		■	15		16	■	17	18
19			■	■	20	21	■	
	■	■	22	23	■	24		■
25	26	27	■	28		■	29	30
31					■	32		

అడ్డం :

1. ముప్పయ్యవ వార్షికోత్సవం జరుపుకుంటున్న దినపత్రిక (4)
4. పూజ (4)
7. పెన్ను అనే పెన్ అంటే? (2)
8. ముసలి గ్రాంథికం (4)
9. మామిడే పొట్టిగా (2)
10. కథ వాడుకలో (2)
11. తలవాకిలి ముందు భాగం (3)
14. దిశ మారిన రంగు (2)
15. వంకర తిరిగిన, కొత్తదారిన (3)
17. శివుడి వాహనం. నంద్యాలలో ఉన్నదే (2)
19. పగిలి ఎటెటో పడిపోయిన బుంగ (3)
20. దీన్నించే బియ్యం వచ్చేది (2)
22. వేడిమి (2)
24. దిబ్బ (2)
25. గతేడాది, పోయినేడు (3)
28. అప్పు (2)
29. పలుకు. అటునుంచి (2)
31. దారి మార్చిన అంతిమ లక్ష్యం (5)
32. శరీరం వణికింది (3)

నిలువు :

1. వెల్లడి, నేటి తరం నోట యాడ్ అయింది (4)
2. వల (2)
3. క్లిష్టమైన స్థితి నుంచి బయటపడు. కింది నుంచి (3)
4. కూర్చొనే సాధనం (3)
5. కిందపడి (2)
6. కొత్తదైన, ఓ రవాణా సంస్థ పేరు (3)
9. మామ పలికే పద్ధతి (2)
10. కవిత్వమే (3)
12. ఓడకు చిరురూపం ఛిద్రమయింది (3)
13. వృశ్చికం. కొండిలో విషముండే పురుగు (2)
16. నెమలి పింఛము, మెలితిరిగిన (2)
18. రోజు (2)
19. చంద్రుడు, కళ నిధిగా కలిగినవాడు (4)
21. రంగు (2)
23. ఎర్రనేల (3)
24. ధైర్యం (3)
26. కిందనుంచి పైకి రాబోయి తోక తెంచుకున్న పెళ్లి కొడుకు (2)
27. కింద నుంచి ఎక్కువ ఉడికిన, నల్లబడిన (2)
30. తగ్గిపోవు, కాండం (2)

మాటలకోట - 13 జవాబు

■	1 అ	2 ద్ద	3 రి	■	4 త	5 ల	పు	■
6 ఆ	■	7 వ	ల	■	8 రు	వృ	■	9 అ
10 కాం	11 తి	■	12 హ	13 రి	ణి	■	14 జా	గు
15 క్ష	అ	రం	■	ఝు	■	16 వ	న	రు
■	■	17 పు	గో	■	18 మో	డు	■	■
19 కం	20 త	పా	■	21 జ	■	22 కం	23 త	24 జా
25 దు	వా	■	26 అ	ల	27 క	■	28 ఊ	బి
లు	■	29 చా	రు	■	30 ర	31 పా	■	ళ్లి
■	32 లు	ప	కు	■	33 కు	దు	వ	■



చచ్చిన గాడిద సవాసేరు

నసీరుద్దీన్ గాడిదకు జబ్బు చేసింది. ఎలా వదిలించుకుందామా అని ఆలోచించి, కొత్తగా వడ్డీ వ్యాపారం మొదలు పెట్టిన ఫక్రుద్దీన్ వద్ద కెళ్లి "భయ్యా, మా బంధువొకడు చచ్చిపోయాడు. దారి ఖర్చులకు డబ్బులేదు. ఒక యాభైదీనారాలు అప్పుగా ఇవ్వు. వడ్డీ ఇస్తాలే" అడిగాడు.

"ఏదో ఒకటి తాకట్టు పెట్టందే ఇవ్వను" చెప్పాడు నిక్కచ్చిగా.

"ప్రస్తుతం నా దగ్గర బంగారం, వెండి వంటి వస్తువులేమీ లేవు. కానీ, నా గాడిదను కుదవబెడ్తున్నా. వంద దీనారాల ఖరీదు చేస్తుంది. ఓ యాభై ఇవ్వు" అన్నాడు.

"అంత పడదు. పాతిక తీసుకెళ్లు. నీ ఇష్టమైతేనే" అన్నాడు చూడకుండానే.

"సరే అంతే ఇవ్వండి. వారంలో వడ్డీతో సహా, నీ డబ్బు నీకిచ్చి, తోలుకెళతాను" అని చెప్పాడు. వ్యాపారి డబ్బివ్వగానే తీసుకుని జాగ్రత్త చెప్పి వెళ్లిపోయాడు నసీరుద్దీన్. గాడిదను తీసుకెళ్లి, గుర్రాల చావిట్లో, విడిగా కట్టేశారు నౌకరులు. విడిపించుకున్న గుర్రాలు గాడిద మీద పడి కుమ్మేవి. కాళ్లతో తన్నేవి. అసలే బలహీనంగా ఉన్నదాయె. ఓ రాత్రి చచ్చూరుకుంది. యజమాని ఆజ్ఞ ప్రకారం సేవకులు ఆ గాడిదను ఊరిబైట పడేసి వచ్చారు.

నెల రోజుల తర్వాత ఇంటికొచ్చిన నసీరుద్దీన్, తన గాడిద చనిపోయిందని తెలిసి సంతోషించాడు. వెంటనే నాలుగు కాసులు షేర్వాణి జేబులో వేసుకుని ఫక్రుద్దీన్ వద్దకెళ్లాడు. "వెళ్లిన పని తొందరగా కాలేదు భయ్యా. అందుకే ఆలస్యమైంది. నా డబ్బు లెక్క చూడండి. ఇచ్చి వెంటనే గాడిదను తోలుకెళ్లాలి. నడవలేక ఛస్తున్న" అన్నాడు జేబులో చేయిపెట్టి గలగల లాడిస్తూ.

"ఏం నసీర్. భీమారీ గాడిదను తోలి వెళ్లావు. నువ్వెళ్లిన మూడోనాడే చచ్చిపోయింది" అన్నాడు తనదేమీ తప్పులేనట్టు.

"అయ్యో నా ముద్దుల గాడిదను చంపేశారా? కన్న కొడుకులా చూసుకునేవాణ్ణి. వంద దీనారాలకడిగినా అమ్మలేదు. ఆగకుండా అరవై మైళ్లు పరిగెత్తేది నన్ను కూర్చోబెట్టుకుని. అలాంటి దాన్ని రోగిష్టి గాడిదంటావా? అలా అనుకుంటే, ముందే కుదవబెట్టుకోకుండా ఉండాల్సింది" అని పెద్దగా కేకలు పెట్టసాగాడు. జనం చాలామంది పోగయ్యారు.

"సరే ఎట్ల చచ్చినా, నా దగ్గరే చచ్చింది గదా. వడ్డీతో ముప్పై అయింది. ఒక ఐదు దీనారాలు గాడిదకింద మినహాయించుకుని, మిగతా ఇరవై ఐదు దీనారాలు ఇచ్చెళ్లు" అన్నాడు దయదలుస్తున్నట్లు.

"నాకు నీ సానుభూతి అవసరం లేదు. అదసలే సిరిగల గాడిద. దానికి వెనుక వైపు అరచేయంత మచ్చుంది. లేచి దాని ముఖం చేస్తే, నాకు జేబునిండా డబ్బు, కడుపు నిండా మందు దొరికేది" అన్నాడు దుఃఖం నటిస్తూ.

"ముఖం మీద మచ్చ వుంటే గదా సిరి" అన్నారెవరో గుంపులో.

"అది గుర్రాలకు. గుర్రాలకు ముఖం మీదుంటే అదృష్టం. గాడిదలకు ముడ్డిమీదుంటే అదృష్టం" అన్నాడు.

వాదనలో నసీరుద్దీన్‌తో ఎవరూ గెలవలేరు కాబట్టి, ఎదురెవరూ మాట్లాడలేదు. వడ్డీ ఎక్కువలాగే ఫక్రుద్దీన్ ను నానా మాటలు అనసాగారు. తల వాచిపోయింది వ్యాపారికి. దాంతో విసుగొచ్చి "నువ్వు డబ్బులివ్వనవసరం లేదు. ఇంక వెళ్లిపో. ఆ నష్టమేదో నేనే పడతాను" అన్నాడు.

"వంద దీనారాల గాడిదను చంపేసి, పాతికిచ్చి పొమ్మంటావా? నాకు నీ డబ్బొద్దు ఏమొద్దు. నా గాడిదను నాకు తెచ్చివ్వు. లేదా న్యాయాధికారి వద్దకెళదాం పద" అన్నాడు పంతంగా.

గతంలో న్యాయాధికారి వద్ద, దండగ కట్టి ఉన్నాడు ఫక్రుద్దీన్. వెళితే మళ్లీ కోపంతో ఎంత దండగ వేస్తాడోనని భయమైంది. ఎటూ తప్పకునే దారిలేక పోయింది.

"మరోసారి నా దగ్గరకు డబ్బు కావాలని రా. అప్పుడు చెప్తాను నీ పని" అని రుసరుసలాడుతూ ఇంట్లోకెళ్లి డెబ్బై ఐదు దీనారాలు తెచ్చి, నసీరు చేతిలో పెట్టి దండం పెట్టాడు.

"చచ్చిన గాడిద సవాసేరని ఊరికే అన్నారా?" అనుకుంటూ జనం అక్కడ్నించి వెళ్లిపోయారు. పది దీనారాలు కూడా చేయని తన గాడిదకు వంద దీనారాలు రావడంతో ఖుషీగా ఇంటికెళ్లాడు నసీరుద్దీన్. నలభై పెట్టి మరో గాడిద తీసుకుని, మిగతా డబ్బు భార్యకిచ్చేశాడు.

- పుప్పాల కృష్ణమూర్తి



కుర్చీలే...

అవసరాలే మనిషితో నూతన ఆవిష్కరణలు చేయిస్తుంటాయి. మీ ముందర కనిపిస్తున్న కుర్చీలు ఆ కోవకు చెందినవే. పూ్యపా ఆకారాన్ని విడగొట్టి వొద్దిగ్గా సర్దితే కుర్చీలు, టేబుల్ రెడీ. ఇంక హాయిగా కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కాఫీ చప్పరించడమే తరువాయి. అంతా అయ్యాక మళ్లీ వాటన్నిటినీ ఒకదానిమీద ఒకటి సర్దేసి ఓ పక్కకు నెట్టేస్తే సరి. గదిలో అడ్డే వుండవు. ఇంతకీ ఈ సెటప్ అంతా ఎందుకనుకుంటున్నారా! అద్దెలు ఎక్కువగా పెట్టకూడదు. చిన్న ఇల్లయినా సౌకర్యంగా వుండాలి. ఈ రెండూ ఒకేసారి సాధ్యమవ్వాలంటే... ఇలాంటి ఏర్పాట్లు తప్పవు. కాకపోతే వీటిని ఎవరు, ఎక్కడ తయారుచేశారనేది మాత్రం తెలీలా! పోనీలే...మెరుపులాంటి ఆలోచన వచ్చిన బుర్రను మాత్రం మనసారా అభినందిద్దాం.